






# ఆకాంక్ష
తెలుగు డైలీ దినపత్రిక








ప్రచురణ : తెలంగాణ | బుధవారం 07 -5 - 2025 | సంపుటి :1 | సంచిక :149 | పేజీలు : 8 | వెల : 5-00


## నగరంలో మరోమారు హైడ్రా దాడులు

- గచ్చిబౌలీ సంధ్యాకన్వెన్షన్‌లో కూల్చివేతలు
- మైలార్‌దేవ్ పల్లిలోనూ ఆక్రమణల తొలగింపు




హైదరాబాద్,(**ఆకాంక్ష న్యూస్**) హైదరాబాద్ నగరంలో హైడ్రా మరోసారి భారీగా కూల్చివేతలను చేపట్టింది. గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ సెంటర్‌ను లక్ష్యంగా చేసుకొని మినీ హాల్, ఫుడ్ కోర్ట్స్‌తో పాటు- అనేక అనుమతులు లేని నిర్మాణాలను తొలగించారు. ఉదయం నుంచే మూడు భారీ బుల్డోజర్ల సహాయంతో కూల్చివేతల ప్రక్రియ ప్రారంభమైంది. పోలీసులు ఘటనా స్థలంలో బందోబస్తును ఏర్పాటు చేసి, ఎవరికీ లోపలికి వెళ్లేందుకు అను మతించలేదు. ఈ కూల్చివేతలు

- మిగతా 2లో పేజిలో

## రేవంత్ రెడ్డిని కలిసిన స్విట్జర్లాండ్ రాయబారి





హైదరాబాద్,మే6: (**ఆకాంక్ష న్యూస్**) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్విట్జర్లాండ్ రాయబారి శ్రీమతి మాయా తిస్సాఫీ మర్యాదపూర్వకంగా కలిసారు. మంగళవారం హైదరాబాద్‌కు వచ్చిన ఆమె సిఎను ఆయన నివాసంలో కలిసారు. ఈసందర్భంగా సిఎం ఆమెకు శాలువా కప్పి మెమెంటో బహుకరించారు. ఇక్కడ అందాల పోటీలు నిర్వహించడంపై అభినందించారు.

## సిఎం వ్యాఖ్యల్లో నిజాయితీ ఉంది



- బిఆర్ఎస్ లాగా బుకాచిచడం రాదు
- ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఎదురుదాడి

2 లో

## పన్నెండున్నరేళ్ల క్రితం కన్నీళ్లతో కోర్టు మెట్లెక్కా




ఇప్పుడు న్యాయం నన్ను నిర్దోషిగా నిలిపింది
ఓబులాపురం కేసులో నిర్దోషిత్వంపై సబిత

## మేం శాంతినే కోరుకుంటున్నాం

- చర్చలు చేయాల్సి వస్తే ముందుకు వస్తాం
- కాదనుకుంటే యుద్దానికైనా సిద్ధమే
- మరోమారు నోరు పారేసుకున్న బిలావల్




## ఓబులాపురం మైనింగ్ కేసులో తుదితీర్పు

- గాలి జనార్ధన్ రెడ్డి తదితరులకు ఏడేళ్ల జైలు
- ఐదుగురిని దోషులుగా, ఇద్దరిని నిర్ధోషులుగా ప్రకటించిన కోర్టు
- మాజీమంతరి సబితను నిర్దోషిగా ప్రకటించిన కోర్టు




హైదరాబాద్,మే 6(**ఆకాంక్ష న్యూస్**) ఓబుళాపురం మైనింగ్ కేసులో నాంపల్లి సీబీఐ కోర్టు తుది తీర్పు వెలువరించింది. 15 ఏళ్ల పాటు సుదీర్ఘ విచారణ అనంతరం ఈ కేసులో మొత్తం ఐదుగురిని దోషులుగా, ఇద్దరిని నిర్దోషులుగా ప్రకటించింది. ఈ కేసులో ప్రధాన నిందితులైన గాలి జనార్దన్ రెడ్డి, బీవీ శ్రీనివాసరెడ్డి, మెఫజ్ అలీఖాన్,

- మిగతా 2లో పేజిలో



## సచివాలయంలో కలాం విగ్రహావిష్కరణ


అమరావతి,మే6(**ఆకాంక్ష న్యూస్**) ఏపీ సచివాలయంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం ఆవిష్కరించారు.

మిగతా 2లో

## రేవంత్ రెడ్డివి దివాళాకోరు రాజకీయం

- సిఎం అనుభవ రాహిత్యం బయటపడుతోంది
- కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తోంది
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు



## బెట్టింగ్ భూతానికి పెద్దపల్లి జిల్లాలో మరో యువకుడి బలి....




అప్పుల పాలై ఉరివేసుకుని యువకుడి ఆత్మహత్య...

క్షణికావేశంలో బెట్టింగ్ యాప్ లతో ప్రాణాలు తీసుకుంటున్న యువత...

రామగిరి, పెద్దపల్లి జిల్లా(ఆకాంక్ష న్యూస్) : ఒకప్పుడు ఎక్కడో ఊరి బయట చెట్ల కింద జూదం ఆడేవారు. ఈ టెక్నాలజీ పుణ్యమా అని ఇప్పుడు అది ప్రతి ఇంట్లోకి చేరింది. చేతిలో సెల్ ఫోన్ ఉంటే చాలు చాలా ఈజీగా జూదం ఆడవచ్చు. దీన్ని స్టైల్ గా బెట్టింగ్ అని కూడా అంటున్నారు. ఈ బెట్టింగ్ యాప్స్ మాయలో పడి యువత జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఎలాంటి కష్టం లేకుండా ఈజీగా మనీ సంపాదించాలన్న దురాశతో ఉన్న డబ్బులను పోగొట్టుకుంటూ అనేక మంది ఈ బెట్టింగ్ యాప్స్ లో డబ్బులు పోగొట్టుకొని చాలామంది అప్పుల పాలై ప్రాణాలను తీసుకుంటున్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఈ బెట్టింగ్ యాప్స్ ప్రభావం తీవ్రంగా ఉండటంతో వేల సంఖ్యలో యువకులు బానిసలుగా మారి ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఇప్పటికే బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన సినీ నటులతో పాటు అన్ని రంగాల

మిగతా 2లో



## సిఎం వ్యాఖ్యల్లో నిజాయితీ ఉంది

హైదరాబాద్,మే6 తెలంగాణ ఆర్థిక పరిస్థితిని నిజాయితీగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తెలిపారు. ఈటల హాఫ్ బిజెపి.. హాఫ్ బిఆర్ఎస్ అని దయాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మాజీ సిఎం కెసిఆర్ చేసిన అప్పులకు నెలకు రూ.7 వేల కోట్లు– కట్టాల్సిన పరిస్థితి వచ్చిందని చెప్పారు. తెలంగాణను దోచుకున్న దొంగలు బిఆర్ఎస్ నాయకులని, ఉద్యమం చేస్తున్నట్లు నటించి పార్టీ నిర్మించుకున్నారని అన్నారు. కెసిఆర్ గుణం ఇంకా మారలేదని విమర్శించారు. కెటిఆర్ కాలు విరిగినా ఆయనే ప్రెస్ మీట్ పెట్టాలా? అని అద్దంకి ప్రశ్నించారు. కెటిఆర్ ను పైకి తేవడానికి పద్ధతి ప్రకారం కెసిఆర్ ప్లాన్ చేస్తున్నారని, బిఆర్ఎస్ రజతోత్సవ సభలో హరీష్ రావు ఫొటో కూడా లేదని ఎద్దేవా చేశారు. హరీష్ రావును కరివేపాకులా పక్కన పెట్టారని అద్దంకి దయాకర్ పేర్కొన్నారు.

## సచివాలయంలో కలాం విగ్రహావిష్కరణ




వైబ్రాంట్స్ ఆఫ్ కలాం సంస్థ తయారు చేసిన విగ్రహాల్ని రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. జూలై 27న అబ్దుల్ కలాం వర్ధంతి రోజున ఈ విగ్రహాలను ఉమ్మడి 13 జిల్లాల్లో ఆవిష్కరించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోమొత్తం 25 కలాం విగ్రహాలను ఆవిష్కరించాలని భావిస్తున్నామని ఈ సందర్భంగా వైబ్రాంట్స్ ఆఫ్ కలాం ప్రతినిధి విజయ్ తెలిపారు.సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా 20 అడుగుల అబ్దుల్ కలాం విగ్రహాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. యువతకు స్ఫూర్తిని ఇచ్చేలా ఈ విగ్రహాల ఏర్పాటు ఉంటుందని విజయ్ పేర్కొన్నారు.

## పన్నెండున్నరేళ్ల క్రితం కన్నీళ్లతో కోర్టు మెట్లెక్కా

హైదరాబాద్,మే 6 ఓబుళాపురం మైనింగ్ కేసులో తనను సీబీఐ కోర్టు నిర్దోషిగా ప్రకటించడంపై మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తనను నిర్దోషిగా ప్రకటించిన న్యాయ వ్యవస్థకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ కేసు విషయంలో పన్నెండున్నరేళ్ల క్రితం కన్నీళ్లతో కోర్టు మెట్లు ఎక్కానని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేసుకున్నారు. ఎన్ని అపవాదులు వచ్చినా తన నియోజకవర్గ ప్రజలు మాత్రం తనకు అండగా నిలిచారన్నారు. ఈ తీర్పు అనంతరం ఆమె కోర్టు వద్ద మీడియాతో మాట్లాడుతూ.. ఏ తప్పూ చేయకపోయినా ఈ కేసులో నన్ను చేర్చడంపై బాధ పడ్డాను. న్యాయ వ్యవస్థ ద్వారా తనకు న్యాయం జరుగుతుందని నమ్మాను. ఈరోజు అదే జరిగింది. కానీ, ఇన్నేళ్లుగా నేను పడిన అవమానాలు, ప్రతిపక్షంలో ఉన్నవారు నన్ను అవినీతిపరురాలినని, జైలుకు పోతానని మాటలు అంటుంటే ఎంతో బాధపడ్డాను. అలా ప్రచారం చేసినా నా జిల్లా ప్రజలు, నియోజకవర్గం ప్రజలు నాపై సంపూర్ణంగా విశ్వాసం ఉంచారు. ఎవరెన్ని మాట్లాడినా నమ్మకుండా నన్ను గెలిపిస్తూ వచ్చారు.

## రేవంత్ రెడ్డివి దివాళాకోరు రాజకీయం

హైదరాబాద్,మే6: తెలంగాణ రాజకీయ వేడి మరోసారి పెరిగింది. సిఎం రేవంత్ వ్యాఖ్యలపై దుమారం రేగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. వ్యక్తిగత దూషణలు, విమర్శలు వచ్చినా సహించామని, కానీ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యోగ సంఘాల నేతలపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు తట్టుకోలేక ఈ ప్రెస్‌మీట్ ఏర్పాటు– చేయాల్సి వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ సాధనలో విద్యార్థులు, ఉద్యోగ సంఘాల నాయకులు పార్టీలకతీతంగా పాల్గొన్నా వాస్తవాన్ని గుర్తుచేస్తూ, అలాంటి నేతలపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు బాధాకరంగా ఉన్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న తీరు ఆయన పాలనాపరమైన అనుభవ లేకపోయినదాని సూచనగా ఉందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ప్రజలను మోసం చేసే అబద్ధాలుగా తేలిపోయాయని, తాము ఎప్పటి నుంచో ఢిల్లీ పార్టీలను నమ్మరాదని చెబుతున్నామని, రేవంత్ రెడ్డి మాటలు దివాలా కోరి వానిలా ఉన్నాయని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వ అధికారం ఉన్నప్పటికీ, పలు హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు.

# బెట్టింగ్ భూతానికి పెద్దపల్లి జిల్లాలో మరో యువకుడి బలి...

(మొదటి పేజి (తరువాయి)




వారిపై పోలీసులు కేసులు నమోదు చేసిన పాకలాలు ఉన్నాయి. ఈ బెట్టింగ్ యాప్స్ వివాదంలో ఎంతోమంది సినీ నిర్మాతలు హీరోలు, ఆర్టిస్టులు యూట్యూబర్స్ ఇలా ఎంతోమంది చిక్కుకున్నారు. ప్రస్తుతం వారు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి.అయితే ఈ బెట్టింగ్ యాప్స్ పై ప్రభుత్వం కూడా తీవ్రంగా పరిగణించి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు పూర్తిస్థాయి ఆదేశాలను కూడా జారీ చేసిన విషయం తెలిసిందే... అయితే మారుతున్న టెక్నాలజీ, సోషల్ మీడియా, మొబైల్ ఫోన్ల వినియోగంతో ఆన్ లైన్ బెట్టింగ్ యాప్స్ విపరీతంగా పెరిగిపోయి యువత బానిసలుగా మారుతున్నారు. తాజాగా పెద్దపల్లి జిల్లాలో ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ ఓ యువకుడి ప్రాణం తీసింది.

వివరాల్లోకి వెళ్తే... అర్జీ–3 డివిజన్ ఓసీపీ–2 లోని ప్రైవేట్ ఓబీ కంపెనీలో వేముల వసంత్ కుమార్ (27)లు వాల్వో ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. మంచి ఉద్యోగం నిండు జీవితం బెట్టింగ్ యాప్స్ పై ప్రభావం చూపించింది. దీంతో గత కొంత కాలంగా ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ లకు అలవాటు పడిన యువకుడు లక్షల రూపాయలను బెట్టింగ్ యాప్ లలో పెట్టి అప్పుల పాలయ్యాడు. ఇదే విషయం యువకుడి తండ్రి వేముల రవిశంకర్ కి తెలియడంతో మరోసారి బెట్టింగ్ యాప్ ల జోలికి వెళ్లొద్దు అంటూ మందలించి గత సంవత్సరం డిసెంబర్ నెలలో 4 లక్షల రూపాయల అప్పులను చెల్లించాడు. అయితే బెట్టింగ్ లకు అలవాటు పడిన యువకుడు తన ప్రవర్తన మార్చుకోకుండా బానిసగా మారి మళ్లీ లక్షల రూపాయలను బెట్టింగ్ యాప్ లలో పెట్టి అప్పుల పాలయ్యాడు. అయితే ఈ విషయం ఎక్కడ తల్లిదండ్రులకు మళ్ళీ తెలుస్తుందో అనే భయంతో తల్లిదండ్రులు ఇద్దరు సుల్తానాబాద్ లోని తమ బంధువుల శుభకార్యానికి వెళ్లిన సమయంలో సెంటినరీ కాలనీలోని తమ ఇంట్లో ఎవరూ లేకపోవడంతో సింగరేణి క్వాటర్లు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇంటికి వచ్చి చూసేసరికి కొడుకు మృతి చెంది ఉండడం తల్లిదండ్రులను కన్నీటి శోకాన్ని మిగిల్చింది. ఈ ఘటనపై మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నగరంలో మరోమారు హైడ్రా దాడులు

ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయిస్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ– లేఅవుట్ పరిధిలో నిర్వహించబడ్డాయి. సంబంధిత లేఅవుట్‌కు ప్రభుత్వ అనుమతులు లేకుండానే రోడ్లు, పార్కులు వంటి ఉమ్మడి భూములపై ఆక్రమణలు జరిగాయని తెలుస్తోంది. రోడ్లను ఆక్రమించి నిర్మించిన గదులు, రెస్టారెంట్లు–, ఫుడ్ కోర్టులు వంటి కట్టడాలను హైడ్రా అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా పలువురు ప్లాట్ యజమానులు తమ స్థలాలు కనబడకుండా అక్రమ నిర్మాణాలు చేసినట్టు– ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు. అనుమతులు లేకుండా నిర్మించిన వంటగదులు, రెస్ట్‌రూములు, మినీ హాల్ వంటి నిర్మాణాలన్నీ హైడ్రా అధికారుల పర్యవేక్షణలో కూల్చివేశారు. అంతే కాకుండా, జీ ప్లస్ 2 అంతస్థుల్లో నిర్మించిన మూడు ఐరన్ షెడ్లు కూడా తొలగించబడ్డాయి. అదనంగా లేఅవుట్‌ను ఆక్రమించి వేసిన రేకుల ఫెన్సింగ్‌ను కూడా అధికారులు తొలగించారు. నగర శ్రేయస్సు కోసం, భవిష్యత్తులో ఇటువంటి అక్రమ నిర్మాణాలకు తావు లేకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకుంటు–న్నట్లు– అధికారులు పేర్కొన్నారు. శాసనానుగుణంగా మాత్రమే నిర్మాణాలు చేపట్టాలని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇకపోతే రాజేంద్రనగర్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లిలో కూడా కూల్చివేతలు చేపట్టింది . స్థానిక ఇందిరా గాంధీ సొసైటీలో ఆక్రమణలను తొలగించారు హైడ్రా అధికారులు. రోడ్డును ఆక్రమించి ప్రహరీగోడ నిర్మించటంతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందని హైడ్రకు ఫిర్యాదు చేశారు స్థానికులు. స్థానికుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు చేపట్టారు అధికారులు. ఈ క్రమంలో హైడ్రా అధికారులతో వాగ్వాదానికి దిగారు ఆక్రమణదారులు.ప్రహరీగోడ నిర్మించిన స్థలం తమదే అంటూ అధికారులతో వాగ్వాదానికి దిగారు ఆక్రమణదారులు.

## దేవాలయాల్లో వరుస ఘటనలు



సింహాచలం సంఘటనలపై ఇప్పటికే అధికారులపై సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. సింహచలం ఘటనకు సంబంధించి ఇప్పటికే ప్రభుత్వం ఏడుగురు అధికారులపై సస్పెన్షన్ వేటు– వేసింది. ఇటీవల విశాఖపట్నం జిల్లాలోని సింహాచలం వరాహ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో అపశృతి చోటు–చేసుకున్న విషయం తెలిసిందే. ఈదురుగాలులు, భారీ వర్షం కారణంగా రూ.300 టికెట్ క్యూలైన్ వద్ద షాపింగ్ కాంప్లెక్స్ సమీపంలోని సిమెంట్ గోడ కూలిపోయింది. ఈ దుర్ఘటనలో ఎనిమిది మంది భక్తులు మృతి చెందారు. ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. దీనికి బాధ్యులు ఎవరన్న దానిపై ఐఏఎస్ అధికారి సురేష్ కుమార్ నేతృత్వంలో త్రిసభ్య కమిటీని ముఖ్యమంత్రి చంద్రబాబు నియమించారు. విచారించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. దీంతో సింహాచలం ఘటనా స్థలంకు వెళ్లి పరిశీలించి త్రిసభ్య కమిటీ–.. మొత్తం 19 మందిని విచారించి ఈ ఘటనకు బాధ్యులెవరో తేల్చి.. మొత్తం ఆరు పేజీలతో నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. వెంటనే యాక్షన్‌లోకి దిగిన ప్రభుత్వం ఏడుగురు అధికారులపై సస్పెన్షన్ వేటు– వేసింది.

## ఓబులాపురం మైనింగ్ కేసులో తుదితీర్పు

(మొదటి పేజి (తరువాయి)

గనులశాఖ అప్పటి డైరెక్టర్ వీడీ రాజగోపాల్‌ను దోషులుగా నిర్ధారిస్తూ శిక్షలు ఖరారు చేసింది. గాలి జనార్దన్‌రెడ్డి సహా నలుగురికి ఏడేళ్ల పాటు జైలు శిక్ష ఖరారు చేసింది. అలాగే, దోషులకు రూ.10వేలు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. ఓబుళాపురం మైనింగ్ కంపెనీకు రూ.2 లక్షలు జరిమానా విధించింది. ఈ కేసులో అప్పటి గనులశాఖ మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డికి ఉపశమనం లభించింది. ఆమెతో పాటు అప్పటి పరిశ్రమల శాఖ కార్యదర్శి కృపానందంను సీబీఐ కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది.ఈ కేసులో వీడీ రాజగోపాల్‌కు అదనంగా మరో నాలుగేళ్లు జైలు శిక్ష విధించింది. భూగర్భ గనుల శాఖ డైరెక్టర్‌గా ఉన్నందున అవినీతి నిరోధక చట్టం కింద ఆయనకు అదనపు శిక్షను ఖరారు చేసింది. ప్రభుత్వ అధికారిగా ఉంటూ అక్రమాలకు పాల్పడినందున మొత్తంగా 11 ఏళ్ల పాటు అతడికి జైలు శిక్ష పడింది. ఈ కేసులో ఏ2గా ఉన్న కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్దన్ రెడ్డికి ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. గాలి జనార్దన్ రెడ్డితో సహా నలుగురికి ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. ప్రస్తుతం గాలి జనార్దన్ రెడ్డి కర్ణాటకలోని గంగావతి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే.. సీబీఐ కోర్టు వెలువరించిన తీర్పును ఉన్నత న్యాయస్థానాల్లో సవాల్ చేసే అవకాశం కూడా ఉంది.కొంత కాలం జైలు జీవితం గడిపిన సంగతి తెలిసిందే. ఓబులాపురం మైనింగ్ కేసులో విచారణ దాదాపు 13 ఏళ్లకు పైగానే సాగింది. 3,,400 డాక్యుమెంట్లను పరిశీలించి, 219 మంది సాక్ష్యులను విచారించి.విచారణ జరిపి సీబీఐ కోర్టు తుది తీర్పు వెల్లడించడం గమనార్హం.

## మేం శాంతినే కోరుకుంటున్నాం

ఇస్లామాబాద్,మే6పహల్గాం దాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేస్తూ భారత్ నిర్ణయం తీసుకోవడంతో పాక్‌లో విమర్శ్వఎదురవుతున్నాయి. దీనిని తప్పించుకునేందుకు అక్కడి నేతలు రకరకాలగా వ్యాఖ్యలు చేస్తున్నారు. దీనిపై మొదట్లో నోరు పారేసుకున్న పాకిస్థాన్ విదేశాంగ మాజీ మంత్రి బిలావల్ భుట్టో ఇప్పుడుమాట మార్చారు. గతంలో సింధూనదిలో నీరు పారకుంటే రక్తం పారుతుందంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశాడు. తాజాగా ప్రతీకార చర్యలకు భారత్ సన్నద్ధమవుతున్న వేళ స్వరం మార్చిన ఆయన.. శాంతి చర్చలకు పాకిస్థాన్ సిద్ధంగానే ఉందని చెప్పాడు. అయితే, విధ్వంసం కావాలా? శాంతి కావాలో భారత్ నిర్ణయించుకోవాలంటూ మరోసారి విషం చిమ్మే ప్రయత్నమే చేశాడు. భారత్ శాంతి మార్గంలో వెళ్లాలని భావిస్తే.. పిడికిలి బిగించకుండా స్వేచ్ఛగా రానివ్వండి. కల్పితాలు కాకుండా వాస్తవాలతో రానివ్వండి. పొరుగువారిగా వారితో కూర్చొని నిజాలు మాట్లాడుదాం. అలా కాదనుకుంటే.. పాక్ ప్రజలను మోకరిల్లేలా చేయలేరని విషయాన్ని వారు గుర్తుంచుకోవాలని బీరాలు పలికారు. పోరాటం చేసేందుకు పాక్ ప్రజలు సిద్ధమే. స్వేచ్ఛపై ప్రేమతో మాత్రమేనని బిలావల్ భుట్టో పేర్కొన్నాడు. ఉగ్రవాద సంస్థలకు మద్దతు, ఆర్థిక సాయం పాక్ అందించిందని పాకిస్థాన్ రక్షణశాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ చేసిన వ్యాఖ్యలతో భుట్టో ఇటీవల ఏకీభవించాడు.

## డ్రగ్స్ నిర్మూలన అవగాహన సదస్సు...

చిగురుమామిడి(ఆకాంక్ష న్యూస్) :
యువత డ్రగ్స్ బారిన నుండి నిర్మూలించడానికి డ్రగ్స్ నిర్మూలన పూరి యాత్ర పేరుతో అవగాహన సదస్సును చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి, రేకొండ, సుందరగిరి, ఉల్లంపల్లి గ్రామాలలో యాత్ర కోఆర్డినేటర్ సారయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బాధ్యులు మాట్లాడుతూ రోజురోజుకు డ్రగ్స్ వాడటం ఎక్కువ అవుతున్న నేపథ్యంలో యువత డ్రగ్స్ కు బానిసలుగా మారుతూ వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. సిగరెట్లు గంజాయి ఇతర వ్యసనాలకు యువత బానిసలు అవుతున్నారని చెడు మార్గాల వైపు అన్వేషిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా యువతల్లో అవగాహన కల్పించేందుకు డ్రగ్స్ నిర్మూలన పారి యాత్ర చేపట్టినట్లు వారు తెలిపారు.

## పరీక్ష సరిగ్గా రాయలేదని ఉరి వేసుకొని విద్యార్థి ఆత్మహత్య....

ఆదిలాబాద్ జిల్లా (ఆకాంక్ష న్యూస్) :
నీట్ పరీక్ష సరిగ్గా రాయలేదని మనస్థాపం చెంది ఓ విద్యార్థి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదిలాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... ఉట్నూరు మండల కేంద్రానికి చెందిన రాయ్ గంగాధర్ కుమారుడు రాయ్ మనోజ్ హైదరాబాదులో ఉంటూ లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకున్నాడు. అయితే పరీక్ష రాసి ఇంటికి వచ్చిన విద్యార్థి ఆన్ లైన్ లో తన మార్కులను పరిశీలించుకోవడంతో తనకు తక్కువ మార్కులు వస్తాయని గ్రహించి మనస్థాపనతో ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కాటారం పోలీస్ స్టేషన్ సమీపంలో దారుణం...

### నడిరోడ్డుపైనే వృద్ధురాలపై గొడ్డలితో దాడి...



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో దారుణ సంఘటన చోటు చేసుకుంది. అందరూ చూస్తుండగానే నడి రోడ్డుపై వృద్ధురాలిని గొడ్డలితో కిరాతకంగా నరికి చంపిన ఘటన సంచలనంగా మారింది. వివరాల్లోకి వెళ్తే...దేవరంపల్లి గ్రామానికి చెందిన లక్ష్మీ అనే వృద్ధురాలిపై వరుసకు కొడుకు అయ్యే మారుపాక అంజి అనే వ్యక్తి గొడ్డలితో దాడి చేసాడు.గతంలో భూ తగాదా నేపథ్యంలో తండ్రి మారుపాక సారయ్యను చంపారనే కోపంతో ఒక్కసారిగా మృతుడి కుమారుడు అంజి పోలీస్ స్టేషన్ సమీపంలో లక్ష్మీ పై గొడ్డలితో దాడి చేసాడు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

## ఎమ్మిగనూరు టెక్స్టైల్ పార్క్ అభివృద్ధికి కృషి

అమరావతి,మే 6 సీఎం చంద్రబాబు పాలన చేనేతలకు స్వర్ణయుగం లాంటింది మంత్రి సవిత తెలిపారు. 200ల యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.. ప్రతి నెలా చేనేత ఎగ్జిబిషన్ లు పెడుతున్నాం.. చేనేతలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తున్నాం.. చేనేతలకు లేటెస్ట్ డిజైన్ సెంటర్లను ఏర్పాటు చేసి మొబైల్ షాప్స్ ను పెంచుతాం.. 90 శాతం సబ్సిడీతో ఫ్రేమ్స్, ఇతర పరికరాలను అందిస్తామని చెప్పుకొచ్చింది. ఈ నెలాఖరికి క్రిఫ్ట్ ఫండ్ ను ఏర్పాటు- చేస్తాం.. ఎమ్మిగనూరు టెక్స్టైల్స్ పార్క్ ను అభివృద్ధి చేసి రానున్న రోజుల్లో చంద్రబాబుతోనే ప్రారంభిస్తామని మంత్రి సవిత వెల్లడించింది. ఇక, రాష్ట్రంలో 1000 ఎకరాల ల్యాండ్ ఉంటే రిలయన్స్ 65 వేల కోట్ల రూపాయలతో సీబీజీ ప్లాంట్ పెట్టేందుకు సిద్ధంగా ఉందని మంత్రి సవిత తెలిపారు. ఏపీఐఐసీ ద్వారా 7 కోట్ల రూపాయలతో -టె-క్స్ -టైల్ పార్క్ ను మొదటి దశలో 20 ఎకరాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం అని తేల్చి చెప్పారు. ఈ పనులు 3 నెలల్లో పూర్తి చేస్తాం అన్నారు. అలాగే, 20 లక్షల ఉద్యోగలు ఇవ్వాలనే లక్ష్యంతోనే నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులను పెడుతున్నామన్నారు.

## మనీలాండరింగ్ కేసులో భారతీయ బిలియనీర్‌కు ఐదేళ్ల జైలు

దుబాయ్,మే6 మనీలాండరింగ్ కేసులో దుబాయ్‌లో నివసిస్తున్న భారతీయ బిలియనీర్ బల్వీందర్ సింగ్ సాహ్నికి అక్కడి కోర్టు ఐదు సంవత్సరాల జైలు శిక్ష విధించింది. షెల్ కంపెనీల నెట్‌వర్క్ ద్వారా మిలియన్ దిర్హామ్‌లను లాండరింగ్, అనుమానస్పద లావాదేవీలకు పాల్పడినందకు బల్వీందర్‌కు ఈ శిక్షపడింది. అంతేకాక.. ఈ ప్రముఖ వ్యాపారవేత్తకు 5లక్షల ఆఈఉ (రూ. 1.14 కోట్లు-)తో పాటు- 150 మిలియన్ ఆఈఉ(రూ.344 కోట్లు-) జరిమానా విధించింది. ఈ శిక్షా కాలం పూర్తయిన తర్వాత దేశం వదిలి పోవాలని కోర్టు ఆదేశించింది. మనీలాండరింగ్ కేసులో సాహ్నితో పాటు-.. అతని కొడుకుతో కలిపి మరో 32 మంది ఉన్నట్లు- తెలుస్తోంది. ఇందులో కొందరు తప్పించుకుని తిరుగుతున్నట్లు- సమాచారం.

## ఆటో యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో రథయాత్ర



మంథని టౌన్ ( ఆకాంక్ష న్యూస్) :
ఆటో కార్మికుల హక్కుల సాధనకై ఆటో యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో నాయకులు రాష్ట్ర వ్యాప్త పర్యటనలో భాగంగా మంగళవారం మంథని అంబేద్కర్ చౌక్ నుండి పాత పెట్రోల్ బంక్ వరకు ఆటో రథయాత్ర చేపట్టి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం జేఏసీ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రీబస్సు పథకం వల్ల ఆటో కార్మికుల జీవితాలు రోడ్డున పడ్డాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటో డ్రైవర్లకు నష్టం కలుగుతుందని భావించి ఆటో రిక్షా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంవత్సరానికి 12,000 ఇస్తామని హామీ ఇచ్చి ఆ వాగ్దానాలన్నిటిని తుంగలో తొక్కిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రీ బస్సు పథకానికి పథకానికి మేము విరుద్ధమని కాదని, మహాలక్ష్మి పథకానికి ఎలాంటి నిబంధనలు లేకపోవడం వల్ల కొన్ని వేల కోట్ల ప్రజాధనం వృధా అవుతుందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటోలు ఎక్కే మహిళల ప్రయాణికులే కరువయ్యారని వాపోయారు . సంవత్సరాల తరబడి ఆటోను జీవనాధారంగా చేసుకొన్న ఆటో డ్రైవర్ల జీవితాలు రోడ్డున పడ్డాయన్నారు. పూట గడవక మనోవేదనకు గురై ఇప్పటికీ 80 మందికి పైగా ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నాం న్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా పేదవానికి లబ్ధి చేకూర్చే ఆశాజనకమైన కార్యక్రమాలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్, జిల్లా అధికార ప్రతినిధి మంథని అశోక్, నియోజకవర్గ ఇన్చార్జ్ గడిపెల్లి శ్రీనివాస్, అధ్యక్షులు జంర్ల రమేష్, ముఖ్య సలహాదారు రేపాక శంకర్, ప్రధాన కార్యదర్శి తుంగల రాజుతో పాటు అధిక సంఖ్యలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలంలో నిర్మించిన ఇంటిని వెంటనే తొలగించాలి

### -పాత ఇంటి నెంబర్ పై ప్రభుత్వ స్థలంలో ఇంటి నిర్మాణం
### -డి ఎల్ పి ఓ విచారణలో వెల్లడి




మంథని (ఆకాంక్ష న్యూస్) : మంథని మండలం ఖాన్సా యిపేట గ్రామానికి చెందిన కుడుదల పోచయ్య ప్రభుత్వ భూమిలో నిర్మించిన ఇంటిని వెంటనే తొలగించాలని ఖాన్సా సాయి పేట గ్రామస్తుడు కుడుదుల రాజయ్య జిల్లా కలెక్టర్ ను కోరారు. మంగళవారం మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోచయ్యకు గ్రామంలో పాత ఇంటి నెంబర్ 1-94 పై పాత ఇల్లు ఉండేదని గ్రామపంచాయతీ నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఇదే ఇంటి నెంబర్ పై ప్రభుత్వ స్థలంలో ఇల్లు నిర్మించారని ఆయన కలెక్టర్ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ప్రభుత్వ స్థలంలో నిర్మించిన ఇంటికి హద్దులు వేరుగా ఉన్నాయని, పాత ఇల్లు 1-94 హద్దులు వేరు అని ఆయన వివరించారు. పాత ఇంటి హద్దులు, నూతనంగా నిర్మించిన ఇంటి హద్దులు పూర్తిగా భిన్నంగా ఉన్నాయని ఆయన తెలిపారు. పాత ఇంటి హద్దులకు ఉత్తరం వైపు గొడుగుల పోచయ్య ఖాళీ స్థలం, దక్షిణం వైపు సిసి రోడ్డు, పడమర వైపు భీముని శంకరయ్య ఇల్లు, తూర్పు వైపు సిసి రోడ్డు ఉండగా కొత్త ఇంటి హద్దులుగా తూర్పు వైపు తాళ్ల గోపాల్ ఖాళీ స్థలం, పడమర వైపు లింగాలపల్లి రాజేశ్వరరావు ఇల్లు, ఉత్తరం వైపు పేరాల విమల కాలి స్థలం, దక్షిణం వైపు గ్రామపంచాయతీ సిసి రోడ్ గా తప్పుగా రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ చేయించుకున్నట్లు ఆయన వెల్లడించారు. సాక్షాలతో సహా ఈ విషయమై ఫిర్యాదు చేయగా మంథని డి ఎల్ పి ఓ ఈనెల 2న పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి వాంగ్మూలం సేకరించినట్లు ఆయన తెలిపారు. ఈ విషయమును ప్రత్యేకమైనదిగా భావించి జిల్లా పంచాయతీ అధికారికి సమర్పించనున్నట్లు డిఎల్ పిఓ తెలిపారు.

ఈ విషయమై ప్రత్యేక చర్యలు తీసుకొని ప్రభుత్వ స్థలంలో నిర్మించిన ఇంటిని విచారణ జరిపి తొలగించాలని, ఈ భూమిపై ఎలాంటి హక్కులు లేకున్నా తప్పుడు రిజిస్ట్రేషన్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా కలెక్టర్ కోరారు.

# జాతీయ రహదారి సీ ఎన్ జి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

### -జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





మంథని (ఆకాంక్ష న్యూస్) :వరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి సి ఎన్ జి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ మంథని మండలం వేం పాడులో జరుగుతున్న జాతీయ రహదారి పనులతో పాటు పుట్ట పాక, మంథని వ్యవసాయ మార్కెట్ యార్డ్, ఏక్లాస్ పూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, మంథని పట్టణంలోని పాత పాల కేంద్రంలో కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ - మంచిర్యాల జాతీయ రహదారి సీ ఎన్ జి పనులను వేగవంతం చేసి 3 రోజుల వ్యవధి లోగా పూర్తి చేయాలన్నారు. యాసంగి పంట సీజన్ లో రైతులు పండించిన నాణ్యమైన ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరుగుతుందని, ఎఫ్ఏక్యూ ప్రమాణాలు రాగానే ధాన్యాన్ని కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలిస్తున్నామన్నారు. మంథని పట్టణ ప్రాంతంలో మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చేందుకు వీలుగా ఏర్పాటు చేస్తున్న ట్రైనింగ్ సెంటర్ పనులు మూడు రోజులలో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి శ్రీ మాల, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, మంథని తహసిల్దార్ కుమారస్వామి,రామగిరి తహసిల్దార్ సుమన్, ఏడిఎం అంజని, ప్యాక్స్ సీఈఓ అశోక్, ఏపిఎం పద్మ, ఏఈ మౌనిక, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మార్కెట్ సబ్ యార్డుకు ప్రభుత్వ భూమి కేటాయించాలి

**హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య కు వినతి పత్రం అందజేసిన వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య**



వరంగల్ ప్రతినిధి, మే 06,:వ్యవసాయ మార్కెట్ కమిటీ వర్ధన్నపేట పరధిలోని ఐనవోలు మండలంలో రైతుల సౌకర్యార్ధము మార్కెట్ సబ్ యార్డు ఏర్పాటు కొరకు 6 ఏకరముల ప్రభుత్వ భూమి కేటాయించగలరని వర్ధన్నపేట మార్కెట్ కమిటీ చైర్మెన్ నరుకుడు వెంకటయ్య హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య కు వినతి పత్రం అందజేశారు.గతములో ఐనవోలు తహసీల్దార్ 5 ఏకరముల భూమిని గుర్తించడం జరిగిందని కానీ అట్టి భూమి మార్కెట్ సబ్ యార్డుకు కేటాయించబడలేదు. అందుకు గాను ఐనవోల్ గ్రామపంచాయతీ పాలక వర్గం వారు గ్రామ రెవిన్యూ పరిదిలో ఆరు ఏకరముల ప్రభుత్వ భూమినీ గుర్తించి తీర్మానం చేసి అప్పటి కలెక్టర్ కు కూడా దరఖాస్తులు కూడా చేయడం జరిగింది.అయితే వర్ధన్నపేట ఎంఎల్ఏ కేఆర్ నాగరాజు కూడా స్థల పరిశిలిన చేసి హన్మకొండ కలెక్టర్ కి ఎంఎల్ఏ నాగరాజు ల్యాండ్ ఉంది సంక్షన్ ఇవ్వండి అని రేక్వెస్ట్ లెటర్ ఇవ్వడం జరిగింది.కేటాయిస్తే సబ్ యార్డు నిర్మాణం, అందులో గోదాము మరియు కవర్ షెడ్డు నిర్మాణాలు చేపట్టవచ్చునని మరియు ఇట్టి యార్డు ఏర్పాటు చేస్తే ఐనవోలు మండల రైతులకు ఎంతో మేలు జరుగుతోందని కలెక్టర్ ను ఎఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య కోరారు.

కలెక్టర్ ను కలిసిన వారిలో వర్ధన్నపేట బ్లాక్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి,వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్య నారాయణ,జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్ పాల్గొన్నారు.

# 20 న చలో ఇందిరా పార్క్ మహాధర్నాను జయప్రదం చేయాలి

**యూ.పీ.హెచ్.సి. ఎస్.ఆర్.ఆర్.తోట.డాక్టర్ అనిత కు వినతిపత్రం అందజేసిన జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా**



వరంగల్ ప్రతినిధి,మే 06,మే 20 న ఉదయం 10 గంటలకు ఇందిరా పార్క్ వద్ద ఏఐటియూసి ఆధ్వర్యంలో ఉద్యోగుల హక్కుల సాధనకై నిర్వహించే ఇందిరా పార్క్ మహా ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని (ఏఐటీయూసి అనుబంధం) ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా రామ రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ ఎన్.హెచ్ ఎంలో వివిధ బాగాల్లో 78 క్యాడర్స్ లో పని చేస్తున్న 17541 ఉద్యోగులను అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,జాతీయ ఆరోగ్య మిషన్ ఆల్ క్యాడర్స్ ఉద్యోగుల సమస్యల శాశ్వత పరిష్కారం కొరకు హాజరు కావాలన్నారు.ఒక్క రోజు ధర్నా ఇందిరా పార్క్ కు ఎన్ హెచ్ ఎం ఆల్ క్యాడర్స్ ఉద్యోగులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఎస్.ఆర్.ఆర్.తోట నర్సింగ్ ఆఫీసర్లు మంజుల , గుడికందుల వాణి ,ల్యాబ్ టెక్నీషియన్ మౌనిక , ఏఎన్ఎంలు నర్మదా ,అనిత రాజేశ్వరి, సపోర్టింగ్ స్టాఫ్ కృష్ణవేణి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో వ్యక్తి మృతి



కేసముద్రం,మే 06,(మద్యం మత్తులో వ్యక్తి మృతి చెందిన సంఘటన ఉప్పరపల్లి గ్రామంలో చోటు చేసుకుంది.కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్, తెలిపిన వివరాల ప్రకారంమండలం లోని ఉప్పరపల్లి గ్రామంకు చెందిన చీకటి లోకేష్ యొక్క భార్య గత పది సంవత్సరాల క్రితం కుటుంబ కలహాల కారణంగా వెళ్లిపోయింది.ఈ క్రమంలో లోకేష్ మద్యానికి బానిసై నాడు.చిన్న చిన్న పనులు చేసుకుంటూ మద్యం సేవిస్తూ ఇంట్లో ఒంటరిగానే ఉంటున్నాడు.మంగళవారం లోకేష్ ఇంట్లో నుండి దుర్వాసన రావడంతో ఇరుగుపొరుగువారు వెళ్లి చూడగా మృతదేహం కనిపించింది.స్థానికులు కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు.లోకేష్ గత రెండు,మూడు రోజుల క్రితం మద్యం తాగి తన ఇంట్లో పడుకొని చనిపోయి ఉంటాడు అని, మృతి పై ఎలాంటి అనుమానాలు లేవని మృతుడి అన్న వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనదనీ ఎస్సై తెలిపారు.

# ప్రజలకు మంత్రి వరాల జల్లు..

**జూన్ 1 నుంచి మృతుల కుటుంబాలకు అర్థిక సాయం**

**నవదంపతులకు పొంగులేటి వారి నూతన వస్త్రాలు..**

**స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి..**

**ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళండి..**

**ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి..**

**ప్రకటించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..హర్షం వ్యక్తం చేసిన నేతలు.**



పాలేరు ఆర్సీ,06 మే, తనని ఆదరించి అత్యధిక భారీ మెజారిటీ తో గెలపించి మంత్రిని చేసిన పాలేరు ప్రజల ఋణం తీర్చుకోవటానికి. రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకవర్గ ప్రజలకు వారాలు జల్లు కురిపించారు. ప్రజలందరికి అర్థిక చేయూతను అందించేందుకు మంత్రి మరో ముందడుగు వేశారు. పార్టీ నాయకుల కోరిక మేరకు పాలేరు నియోజకవర్గంలో ప్రజలందరికి అర్థిక సాయం అందజేయనున్నారు. జూన్ 1 నుంచి పాలేరు నియోజకవర్గంలో మృతి చెందే ప్రతి కుటుంబానికి అండగా పొంగులేటి ఆర్థిక సహాయం చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఆయన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ప్రకటించారు. జూన్ 1 నుంచి చనిపోయే ప్రతి ఒక్క కుటుంబానికి పార్టీలకు అతీతంగా రూ.10వేల చొప్పున అర్థిక సహాయం అందించనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. పేద ప్రజలు చనిపోతే వారి దహన సంస్కారాలకు కనీసం డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించిన పొంగులేటి .ఇకపై మృతుల కుటుంబాలకు భరోసా కల్పించాలని భావించారు. అలాగే పాలేరు నియోజకవర్గంలో ఎవరు వివాహం చేసుకున్న ఆ నవదంపతులకు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కుటుంబ నుంచి నూతన వస్త్రాలను అందిస్తామని మంత్రి ప్రకటించారు. పార్టీలకు అతీతంగా నవదంపతులకు నూతన వస్త్రాలను అందిస్తామని తెలిపారు.

**హర్షం వ్యక్తం చేస్తున్న పార్టీ శ్రేణులు..**

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వ్యక్తి మరణించి పుట్టెడు దుఃఖం లో ఉండే కుటుంబానికి పొంగులేటి అండ' గా ఉంటాను అని ముందుకు రావటం నిజం గా పేద ప్రజలు అదృష్టం అని పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండండి: మంత్రి**

జూన్ నెలలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయని ఈ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సర్వం సిద్ధంగా ఉండాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పార్టీ శ్రేణులకు సూచించారు. గ్రామాలలో వర్గ పోరు లేకుండా అందరూ ఐక్యంగా ఉండి స్థానిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా పనిచేయాలని, ఎవరు తప్పు చేసినా నాకు తెలుస్తుందని, తెలిసి తప్పు చేస్తే ఏ ఒక్కరిని వదిలేది లేదని స్పష్టం చేశారు. వర్గాలు ఉంటే, సమస్య ఉంటే నాలుగు గోడల మధ్య తెలుసుకోవాలని ఏ నాయకుడు కూడా రోడ్డెక్కి గొడవపడితే సహించేది లేదన్నారు. సమస్య జటిలంగా ఉన్నప్పుడు నా దృష్టికి తీసుకురా వాలని మంత్రి పార్టీ శ్రేణులకు సూచించారు.

**ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళండి..**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 16 నెలల అయ్యిందని, ఈ కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టి, ప్రజలకు అందిస్తుందని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువైయ్యే విధంగా పార్టీ శ్రేణులు చొరవ తీసుకోవాలని, ప్రభుత్వ పథకాల గురించి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని, రాబోయే రోజుల్లో మరిన్ని ప్రభుత్వ పథకాలను అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, నాయకులు కార్యకర్తలు కూడా ప్రజలకు భరోసా ఇవ్వాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో ప్రభుత్వ పథకాలను అందుతున్నప్పటికీ ప్రచారంలో వెనకంజలో ఉన్నామని, సోషల్ మీడియా చాలా వీక్ ఉందని, నాయకులు, కార్యకర్తలు సోషల్ మీడియా ద్వారా ప్రజలకు ప్రభుత్వ పథకాలను గురించి తెలియజేయాలని సూచించారు.

# ఏరువాక పున్నమి (కారా పౌర్ణమి)పండుగకు ఆహ్వానం

**ఎంపీ వద్దిరాజు,ఎమ్మెల్యే గంగుల తదితర ప్రముఖులను ఆహ్వానించిన రాయచూరు మున్నూరుకాపు సంఘం**

హైదరాబాద్, మే 06:కర్ణాటకలోని రాయచూరుకు చెందిన మున్నూరుకాపు (బలిజ) సమాజం ప్రతి ఏటా జూన్ నెలలో ఏరువాక పున్నమి (కారా పౌర్ణమి)పండుగను ఘనంగా జరుపుకుంటారు. ముంగారు సాంస్కృతిక సంఘం అధ్యక్షుడు, రాయచూరు మాజీ ఎమ్మెల్యే ఏ.పాపారెడ్డి ఆధ్వర్యంలో 2000 సంవత్సరంలో ఈ కారా పౌర్ణమి పండుగ ఉత్సవాలు మొదలయ్యాయి.అదేవిధంగా ఏడాది జూన్ 10,11,12వతేదీలలో ఈ పండుగ రజతోత్సవాలను ఘనంగా జరుపాలని రాయచూరు మున్నూరుకాపు సమాజం నిర్ణయించింది.ఇందులో భాగంగా కర్ణాటకలోని చిక్ బళ్లాపూర్ ఎమ్మెల్యే ప్రదీప్ ఈశ్వర్, రాయచూరు మాజీ ఎమ్మెల్యే పాపారెడ్డిల నాయకత్వంలో 30మందితో కూడిన ప్రతినిధి బృందం హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలో రాజ్యసభ సభ్యులు,మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర,మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తదితర ప్రముఖులను కలిసింది.కారా పౌర్ణమి పేరుతో తాము ప్రతి ఏటా రైతుల పండుగను ఘనంగా జరుపుతామని,ఇందులో భాగంగా వచ్చే నెల జూన్ 10,11,12వ తేదీలలో జరిపే ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరు కావలసిందిగా ప్రదీప్ ఈశ్వర్,పాపారెడ్డిలు రవిచంద్ర, కమలాకర్ తదితర ప్రముఖులను ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎద్దుల బల ప్రదర్శన,కుస్తీ పోటీలు జరుగుతాయని,ఎడ్ల బండ్ల ఊరేగింపు ఉంటుందని వారు వివరించారు.ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్యే గంగుల,జల వనరుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వీరమల్ల ప్రకాష్, పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యులు సీ.విఠల్,మున్నూరుకాపు సంఘం అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్ధార్ పుటం పురుషోత్తమ రావు, ప్రముఖులు రౌతు కనకయ్య, ఆకుల రజిత్ కుమార్,మరికల్ పోత సుధీర్ కుమార్,చందు జనార్ధన్,ఊసా రఘు,దుర్గం రవీందర్, చెరుకూరి శేషగిరిరావు,డాక్టర్ పీఎల్ఎన్ పటేల్,తేళ్ల మురళీధర్,బేతి శ్రీధర్,బాపట్ల మురళి



తదితర ప్రముఖులను వారు ఆహ్వానించారు.ప్రదీప్ ఈశ్వర్,పాపారెడ్డిల నాయకత్వాన ఎంపీ రవిచంద్ర నివాసానికి విచ్చేసిన రాయచూరు మున్నూరుకాపు సమాజం నాయకులు బీ.నర్సిరెడ్డి,జి.శేఖర్ రెడ్డి,సాయి,వినయ్ రెడ్డి,అమర్ నాథ్,జీ.ప్రతాపరెడ్డి,విజయ్ రాజు,హంపీ రెడ్డి,జీ.నరేష్,జీ.నర్సిరెడ్డి,యు.గోవిందరెడ్డి,దేవరాజ్ రెడ్డి తదితరులకు ఆత్మీయ స్వాగతం లభించింది. రాయచూరు మున్నూరుకాపు సమాజం నాయకులను తెలంగాణ మున్నూరుకాపు సంఘం ప్రముఖులు శాలువాలతో సత్కరించారు,వారి గౌరవార్థం ఎంపీ రవిచంద్ర ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు.

# పది పాసైన విద్యార్థులను సన్మానించిన పెండ్ర

పాలేరు ఆర్సీ, 06మే 6, పది పాసైన విద్యార్థిని విద్యార్థులు.. భవిష్యత్ చదువుల్లో మంచిగా చదువుకుని ఉన్నతులుగా ఎదగాలని, ఉన్న ఊరికి. .కన్నవారికి పేరు తీసుకురావాలని ఆ స్కూల్ పూర్వ విద్యార్థి, సీనియర్ జర్నలిస్ట్ పెండ్ర అంజయ్య అకాంక్షించారు. ఇటీవలే ప్రభుత్వం ప్రకటించిన పదోతరగతి ఫలితాల్లో కూసుమంచి మండలం జీళ్ళచెరువు ఉన్నత పాఠశాలకు చెందిన సురభీ సుశ్వాంతి, రేపాకుల సాహితీ, పోతురాజు అస్మిత, ఐతగాని సరస్వతి, డి. శ్రావణి, మాదారపు శ్రీజ, దారావత్ సచిన్, ద్రావిడ్ జితేందర్ మరి కొంత మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ప్రధానోపాధ్యా యుడు తుమ్మా శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెండ్ర అంజయ్య, మరో పూర్వ విద్యార్థి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు ఉత్తీర్ణత సాధించిన అందరు విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ముందుగా విద్యార్థులందరికీ స్వీట్లు పెట్టి అభినందించారు. విద్యార్థులతో మాట్లాడారు. ఉన్నత చదువులపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పెండ్ర అంజయ్య మాట్లాడుతూ పది పాస్ అయినా విద్యార్థులు ఇంటర్ మీడియట్ లో చేరబోతున్నారని, ఇంటర్ యువత భవిష్యత్ కు పునాది వేసే మొదటి అడుగు లాంటిదని అన్నారు. ఇప్పటి వరకు చదివింది ఒక ఎత్తు అయితే ఇంటర్



మీడియట్ ఒక ఎత్తు అని, మీ భవిష్యత్ ను పరిగణంలోకి తీసుకొని మంచిగా కష్టపడి, ఇష్టంతో చదువుకోవాలని కోరారు. మంచి చదువులతో ఉన్నతిగా ఎదగాలని ఆకాంక్షించారు.

## కాంగ్రెస్ ఖేల్ ఖతం..దుకాణం బంద్

ప్రభుత్వాన్ని నడిపే స్థితిలో లేని రేవంత్

ఆయన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమన్న బండి



రాజన్నసిరిసిల్ల,మే6 ఇచ్చిన హామీలను నెరవేర్చలేక కాంగ్రెస్ చేతులెత్తేసిందని, సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. సిఎం రేవంత్ వ్యాఖ్యలతో ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ఖేల్ ఖతం, దుకాణ్ బంద్ అంటూ బండి సంజయ్ వ్యాఖ్యానించారు. సీఎం స్వయంగా చేసిన వ్యాఖ్యలే వారి వైఫల్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో రైతులకు ఇచ్చిన హామీలన్నీ గాలికొదిలేశారని బండి సంజయ్ ధ్వజమెత్తారు. వృద్ధులకు రూ.4 వేల పింఛన్, మహిళలకు నెలనెలా రూ.2,500, తులం బంగారం వంటి హామీలు నేరవేర్చని ప్రభుత్వం, నిరుద్యోగులకు వాగ్దానం చేసిన రూ.4,000 భృతి కూడా ఇవ్వడం లేదన్నారు. అంతేకాదు, విద్యార్థులకు హామీగా చెప్పిన రూ.5 లక్షల భరోసా కార్డు ఇప్పుడు లేదన్నట్టే తేలిందని విమర్శించారు.సంవిధాన్ చూపిస్తూ రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రస్తావిస్తూ బండి సంజయ్, ఆయన వాటికి సమాధానం చెప్పక తప్పదన్నారు. రేపటి నుంచి కాంగ్రెస్ మంత్రులను, ఎమ్మెల్యేలను ప్రజల మధ్య నిలదీస్తామని హెచ్చరించారు. రాజీవ్ రహదారి నిర్మాణం, నాణ్యతపై వస్తున్న విమర్శలపై కూడా బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. ఈ రహదారిని కాంగ్రెస్ ప్రభుత్వం నాగుపాముల్లా వంకరటింకరగా నిర్మించిందని, కమిషన్లకు కక్కుర్తిపడి నాసిరకం పనులు చేయించిందని ఆరోపించారు. ఇకపై 2035 వరకు కాంట్రాక్టర్‌తో ఒప్పందం కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే చేసిందని గుర్తు చేశారు. ఈ సమస్యను పరిష్కరించి, 6 లేన్ జాతీయ రహదారిగా విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే 2022లోనే ప్రతిపాదనలు చేసిన విషయాన్ని సంజయ్ స్పష్టం చేశారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకు కాంగ్రెస్ పార్టీ డ్రామాలు ఆడుతోందని బండి సంజయ్ విమర్శించారు. మంత్రి కోమటిరెడ్డకు కూడా కేంద్ర మంత్రి గడ్కరీ ఇదే విషయాన్ని స్పష్టంగా చెప్పినట్టు- గుర్తుచేశారు. లేఖల పేరుతో కేంద్రంపై బురద చల్లడాన్ని తీవ్రంగా ఖండించారు. సీఎం వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు, మంత్రులు కూడా స్పష్టత ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రే రాష్ట్రం దివాలా తీసిందని పేర్కొనడం సిగ్గుచేటని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ప్రభుత్వ పెద్దగా ప్రజల్లో ధైర్యం నింపాల్సిందిపోయి అధైర్యాన్ని నూరిపోస్తూ రాష్ట్రం పరువు తీస్తున్నారని ధ్వజమెత్తారు. కరీంనగర్‌లో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వం నడపలేమనే స్థితిలో కాంగ్రెస్ ఉందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసే అడ్డగోలు హామీలు ఇచ్చారని.. ఇప్పుడు ఆరు గ్యారంటీలు అమలు చేయలేమని చేతులెత్తేశారని విమర్శించారు. కేంద్రమంత్రులు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని సీఎం చెప్పడం పచ్చి అబద్ధమన్నారు. ఎన్నికల్లో హామీలిచ్చిన రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ ఇప్పుడు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను వదిలిపెట్టబోమని హెచ్చరించారు.

## తెలంగాణ కులగణను అనుసరించండి


మోడీకి ఖర్గే సుదీర్ఘ లేఖ

న్యూఢిల్లీ,మే6 దేశవ్యాప్తంగా కులగణన జరపడానికి అన్ని రాజకీయ పార్టీలతో చర్చలు జరపాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మోడీ ప్రభుత్వాన్ని కోరారు. అందరి అభిప్రాయాలతో ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ మేరకు ఆయన మోడీకి లేఖ రాశారు. దేశంలో మొట్టమొదటిసారిగా కులగణను తెలంగాణ ప్రభుత్వం చేపట్టింది. కేంద్ర హోంమంత్రిత్వశాఖ తెలంగాణ కులగణన నమూనాను అనుసరించాలని ఖర్గే లేఖలో మోడీ ప్రభుత్వాన్ని కోరారు. తుది కుల గణన నివేదికలో ఏదీ దాచిపెట్టవద్దని.. ప్రతి కులం యొక్క సామాజిక, ఆర్థిక డేటాను ప్రజలకు చేరువలో ఉంచాలి అని ఆయన మోడీ ప్రభుత్వాన్ని కోరారు. అలాగే రిజర్వేషన్లకు సంబంధించిన విషయంపై కూడా ఖర్గే లేఖలో పేర్కొన్నారు. ఆగస్టు 1994 నుండి రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్‌లో తమిళనాడు రిజర్వేషన్ల చట్టం మాత్రమే రక్షించబడింది. అదే మాదిరిగా.. ఇతర రాష్ట్రాల చట్టాలను కూడా మన రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాలి అని ఆయన లేఖలో పేర్కొన్నారు. ఎస్సీ,ఎస్టీ, ఓబిసి రిజర్వేషన్లలో 50 శాతం పరిమితిని కూడా రాజ్యాంగ సవరణ ద్వారా తొలగించేందుకు కులగణన సర్వే ద్వారా స్పష్టమవుతుందని ఆయన లేఖలో తెలిపారు. ఈ కులగణన సర్వే ద్వారా ప్రైవేట్ విద్యా సంస్థల్లో కూడా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఒబిసిలకు రిజర్వేషన్లు కల్పించే ఆర్టికల్ 15(5)ను అమలు చేయాల్సిన అవసరం నెలకొంటు-ంది అని ఖర్గే లేఖలో పేర్కొన్నారు. న్నత విద్యా శాఖకు గ్రాంట్ల డిమాండ్లపై మార్చి 25, 2025న సమర్పించిన 364వ నివేదికలో విద్య, మహిళలు, పిల్లలు, యువత, క్రీడల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ- ఆర్టికల్ 15(5)ని అమలు చేయడానికి కొత్త చట్టాన్ని సిఫార్సు చేసిందని ఖర్గే పేర్కొన్నారు.సామాజిక న్యాయం అనే అంశాన్ని లేవనెత్తినందుకు ప్రధాని మోడీ, ఆయన సహచరులు కాంగ్రెస్‌పై దాడి చేశారు. అయినప్పటికీ మన రాజ్యాంగ ప్రవేశికలో ప్రతిజ్ఞ చేసినట్లు-గా ఆర్థిక న్యాయం, హోదా, అవకాశాల సమానత్వాన్ని నిర్ధారించడానికి కులగణన ఖచ్చితంగా అవసరం అని ఖర్గే నొక్కి చెప్పారు.

# మనసుకవి ఆచార్య ఆత్రేయ నేడు జయంతి సందర్భంగా నివాళి



విజయవాడ,మే6(ఆర్ఎన్ఎ): ఆచార్య ఆత్రేయ తెలుగు వారికి సుపరిచతమైన సినీ కవి. ఆయన ఎన్నో అందమైన పాటలను, విరహగీతాలను రచించి మెప్పుపొందారు. ఆత్రేయుడు అంటే చంద్రుడు అని కూడా అర్థం. మబ్బుల చాటున చందమామ దోబూచులాడినట్లు ఆత్రేయ రాసిన కొన్ని సినిమా పాటల వెనుక ఆయన ఆంతర్యాన్ని, అనుభవాన్ని, అన్వేషణలు కలబోసి ఉంటాయి. సినిమా పాటల్లో తేలికైన పదాలతో ఎంత బరువైన భావాలనైనా పలికించిన ఆత్రేయను సినీ వేమన అనొచ్చు. అలాగే జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాను చవిచూసిన ఆత్రేయను 'అపర శ్రీనాథుడు' అని కూడా అనొచ్చు. ఆత్రేయ తనకు ఎదురైన అనుభవాలను పాటల్లో పొదిగి, తన గుండె బరువును దించుకున్నట్లుగా కూడా కొందరు పెద్దలుచెబుతారు. మనసుకవిగా ముద్ర వేసుకున్న ఆచార్య ఆత్రేయ పూర్తి పేరు 'కిళాంబి వేంకట నరసింహాచార్యులు'. పేరులో ఆచార్యని, గోత్రంలోని ఆత్రేయను తీసుకొని 'ఆచార్య ఆత్రేయ' అని పెట్టుకున్నారాయన. 1921 మే 7, నెల్లూరు జిల్లా, సూళ్లూరుపేట మండలం, మంగళంపాడు గ్రామంలో సీతమ్మ, కృష్ణమాచార్యులకు జన్మించారు. భక్తిరస ప్రధానంగానూ ఆత్రేయ కలం అద్భుతాలు సృష్టించింది. శేషశైలావాస శ్రీవెంకటేశా అంటూ ఆయన శ్రీనివాసుడికి జోలపాడిన విధం మరిచిపోలేనిది. శ్రీ వెంకటేశ్వర మహత్యం చిత్రంలోని ఈ పాట అప్పటికీ ఇప్పటికీ ఎప్పటికీ.. విన్న వెంటనే శ్రీవారి చెంతకు పట్టుకెళ్లిపోతుంది. మనసు గతి ఇంతే మనిషి బతుకు ఇంతే మనసున్న మనిషికీ సుఖము లేదంతే అంటూ ఆయన కలం నుంచి ఎన్నో ఆణిముత్యాలు జాలువారాయి. తక్కువ మాటలతో ఎక్కువ భావాలను పలికించడంలో ఆత్రేయ దిట్ట. ఆయన పాటలు




తెలుగు సినిమాను కొత్త పుంతలు తొక్కించాయి. ప్రేక్షకుడ్ని సినిమాలో మమేకమయ్యేలా చేయడంలో ఆయనకాయనే సాటి.1989, సెప్టంబర్ 13.. ఎందరో సినీ అభిమానులను విషాదంలో ముంచుతూ ఈ లోకాన్ని విడిచివెళ్లారు ఆత్రేయ. మనసుతో ఆయన పలికించిన భావాలకు ఆచార్యత్వం వహించారు. కనుకనే ఆచార్య ఆత్రేయ అయ్యారు. ఆయన కలం మూగపోయినా పాటలు ఆగవు. ఆ పాటలు ఆగినా అందులోని రాగాలకు అంతం లేదు. వాటిలో పలికించిన భావాలకు మరణం లేదు. ఆత్రేయ ఆగని మనోభావాల ఉధృతికి చెరగని ముద్రలాంటి వారు. ఇందులో అనుమానం లేదు.

## మెట్రో ఛార్జీల పెంపునకు రంగం సిద్ధం

నష్టాల నుంచి అధిగమించేందుకు చర్యలు



హైదరాబాద్,మే6 :హైదరాబాద్ మెట్రో రైలు ఛార్జీలను పెంచే అవకాశాలపై తాజాగా సంకేతాలు వెలువడ్డాయి. మెట్రో వర్గాల సమాచారం ప్రకారం, మే రెండో వారంలో సవరించిన టికెట్ రేట్లు అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం ఎల్ అరాుడ్ టీ- గ్రూప్ ఛైర్మన్ అమెరికా పర్యటనలో ఉన్నారు. ఆయన భారత్‌కు చేరిన తర్వాతే ఛార్జీల పెంపుపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రో సంస్థ ఈ టారిఫ్ సవరణలతో వార్షికంగా అదనంగా రూ.150 కోట్ల వరకు ఆదాయం పొందాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఛార్జీలు పెంచే అంశంపై ఇప్పటికే సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖల ద్వారా సమాచారం ఇచ్చింది. ప్రస్తుతం మెట్రోలో కనిష్ఠ టికెట్ ఛార్జీ రూ.10 కాగా, గరిష్ఠ ఛార్జీ రూ.60గా ఉంది. ఈ గరిష్ఠ ధరను రూ.75 వరకు పెంచే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇటీవలి నివేదికల ప్రకారం, మెట్రో రైలు సేవలతో పాటు ప్రకటనలు, షాపింగ్ మాల్స్ అద్దె లాంటి ఇతర మార్గాల ద్వారా మెట్రో సంస్థ ఏటా సుమారు రూ.1500 కోట్ల ఆదాయాన్ని నమోదు చేస్తోంది. అయితే మెట్రో నిర్వహణ, ఉద్యోగుల జీతాలు, బ్యాంకు రుణాల వడ్డీలు వంటి ఖర్చులతో కలిపి సంస్థకు వార్షికంగా సుమారు రూ.2000 కోట్ల వ్యయం జరుగుతోందని వర్గాలు తెలిపాయి.

## టిడిపి సీనియర్ నేత పాలకొండరాయుడు కన్నుమూత

-ఎంపిగా, ఎమ్మెల్యేగా ప్రజల్లో సుస్థిర స్థానం
-రాయుడు మృతికి మంత్రుల సంతాపం

అన్నమయ్య,మే6 అన్నమయ్య జిల్లా రాయచోటిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండరాయుడు కన్నుమూశారు.. 80 ఏళ్ల పాలకొండరాయుడు.. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రాణాలు విడిచారు.. రెండు రోజుల క్రితం అనారోగ్యపాలైన సుగవాసి పాలకొండరాయుడును బెంగుళూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. అయితే, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో తుదిశ్వాస విడిచారు.. ఒకసారి రాజంపేట ఎంపీగా, నాలుగుసార్లు రాయచోటి ఎమ్మెల్యేగా గెలుపొందిన సుగవాసి పాలకొండరాయుడు.. రాజకీయాలలో తనకంటూ ఓ స్థానం దక్కించుకున్నారు.. ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఎంపీ, ఎమ్మెల్యే గా పనిచేశారు.. పాలకొండరాయుడు మృతి విషయం తెలుసుకుని టీడీపీ శ్రేణుల, ఆయన అభిమానులు దిగ్భ్రాంతికి గురయ్యారు. దీంతో, రాయచోటి నియోజకవర్గంలో విషాదఛాయలు అలుముకున్నాయి.. మరోవైపు, సుగవాసి పాలకొండరాయుడు మృతి పట్ల మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, బీసీ జనార్ధన్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.. పాలకొండ రాయుడు మరణం పై తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేసిన మంత్రులు... టిడిపి కార్యకర్తలకు తీరని లోటని పేర్కొన్నారు.. రాయుడుకు రాయచోటి ప్రజలతో విడదీయలేని అనుబంధం ఉందన్నారు..

## ప్రకాశం జిల్లాలో మరోమారు ప్రకంపనలు

భయాందోళలకు గురైన ప్రజలు




ఒంగోలు,మే6ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి భూప్రకంపలను ఆందోళనకు గురిచేస్తున్నాయి.. జిల్లాలోని పలుచోట్ల ఈ రోజు స్వల్పంగా భూమి కంపిం చింది.. పొదిలి, దర్శి, కురిచేడు, ముండ్లమూరు మండలాల్లో సెకను పాటు- స్వల్పంగా భూమి కంపించినట్టు స్థానికులు చెబుతున్నారు. భూప్రకంపన సమయంలో పెద్ద శబ్దాలు వచ్చినట్టుగా తెలుస్తోంది.. పెద్ద శబ్దాలతో భూమి కంపించటంతో భయాందోళనకు గురైన ప్రజలు.. ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు.. సోమవారం రోజు తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో స్వల్ప భూప్రకంపనలు సంభవించిన విషయం విదితమే.. కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, నిర్మల్, పెద్దపల్లి జిల్లాల్లో సోమవారం భూమి కంపించింది. ఈ పరిణామంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఇళ్లలోని వస్తువులు కదలడం, భూమి కొద్ది సెకన్ల పాటు కంపించడంతో ఏం జరుగుతుందో తెలియక భయంతో ఇళ్ల నుంచి బయటకు వచ్చేసినట్టు స్థానికులు వెల్లడించారు.. అయితే, కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రకంపనల ప్రభావం కాస్త తీవ్రంగా ఉన్నట్టు తెలుస్తోంది.. చొప్పదండి, గంగాధర, రామడుగు మండలాల్లో భూమి కొన్ని క్షణాల పాటు- కంపించినట్లు స్థానికులు వెల్లడించారు.. కాగా, ప్రకాశం జిల్లాలోని పలు ప్రాంతాల్లో భూప్రకంపనలు ఆందోళన కలిగించాయి. .

## అదుపుతప్పి బోల్తాపడ్డ ఆటో

పార్వతీపురం,మే6 దినసరి కూలీలతో వెళుతున్న ఆటో అదుపుతప్పి బోల్తాపడటంతో పలువురు కూలీలకు గాయాలయ్యాయి. ఈఘటన మంగళవారం మన్యం జిల్లా పార్వతీపురం రూరల్‌లో జరిగింది. మండలంలోని పెద్దమరికి గ్రామం నుంచి కారాడవలస వెళుతున్న ఆటో మార్గమధ్యంలోని కృష్ణపల్లి గ్రామ శివారు మలుపు వద్ద అదుపుతప్పి పంట పొలాల్లో బోల్తా పడింది. ఈ ఘటనలో ఆటో నుజ్జునుజ్జయింది. ఎప్పటిలాగానే పెద్దమరికి దినసరి కూలీలు సిమెంట్ పని నిమిత్తం కారడవలసకు ఆటోలో వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను 108 సహాయంతో పార్వతీపురం ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వీరిలో ఒకరి కుడి కాలికి తీవ్రంగా గాయాలైనట్లు- తెలుస్తుంది. సంఘటనపై రూరల్ ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సంపాదకీయం

# అష్టదిగ్బంధనతో పాక్ ఉక్కిరిబిక్కిరి !

యుద్ధమంటే నేరుగా పోరాటమొక్కటే కాదు...శత్రువును అష్టదిగ్బంధనం చేసి కదలకుండా చేయడం కూడా యుద్ధంలో ఓ భాగమే. పాక్ పరిస్థితి ఇప్పుడు అలాగే ఉంది. అది నిద్రలేని రాత్రులు గడుపుతోంది. ప్రపంచ దేశాలు నమ్మలేని దుస్థితిలో కొట్టుమిట్టాడుతోంది. నిజంగానే యుద్ధం జరిగితే దాని పక్కన నిలబడానికి ఒక్కదేశం కూడా రాకపోవచ్చు. ఇప్పటికే అనేక రకాలుగా భారత్ పాక్‌ను ముప్పుతిప్పలు పెడుతోంది. పహల్గామ్ దాడి జరిగి పక్షం రోజులు పూర్తయ్యాయి. ఇంకా ఎప్పుడు దాడి చేస్తారని కొందరు అధికారంలో ఉన్న బిజెపిని నిలదీసే ప్రయత్నంలో ఉన్నారు. ఇలాంటి వారు యుద్ధతంత్రం గురించి తెలుసుకుంటే మంచిది. సామ,భేద, దాన, దండోపాయాలు అన్నవి యుద్ధంలో బాగా వాడే పదాలు. మొదటి మూడు విఫలమైన తరవాతనే నాలుగోది అయిన దండోపాయం చేపట్టాలి. రావణుడు యుద్ధానికి సై అన్న తరుణం లోనూ అతడి పట్టపుమహిషి మండోదరి అడ్డుపడి సామ,భేద,దాన,దండోపాయల గురించి వివరిస్తుంది. రాముడిని మచ్చిక చేసుకుని బతిమాలి, బామాలి, క్షమించమని వేడుకొమ్మని అంటుంది. చేసిన తప్పును సరిదిద్దుకోమని హెచ్చరిస్తుంది. కానీ రావణుడు ఇవన్నీ మరచి యుద్ధంచేసి పారజితుడు అయ్యాడు. పాక్ కూడా ఉగ్రవాదం ఎగదోసే ప్రయత్నం నుంచి బయటపడి, తన ఉనికిని గుర్తించాలి. భారత్ నుంచి వివిడ్డ ముక్కనని గుర్తించాలి. అలా జ్ఞానోదయం కావాలి. అప్పుడే పాక్ ప్రపంచదేశాల్లో మనగలుగుతుంది. కానీ అలా చేయలేక ఉగ్రవాదాన్ని ఎగదోస్తూ తమదేశ ప్రజలను మభ్య పెడుతూ వస్తోంది. ఇప్పుడు పాపం పండింది. ఇంతకాలం ఒక లెక్క..ఇప్పుడో లెక్క. పహల్గామ్ దాడి తరవాత ఇప్పుడు భారత్ విసిరిన ఉచ్చులో పడి గిలగిల కొట్టుకుంటోంది. మోడీ కూడా ఇప్పుడు అదే వ్యూహంతో సాగుతున్నారు. ఇప్పటికే పాక్ యుద్ధభయంతో సైన్యాన్ని మొహరించింది. ఉగ్రవాద శిబిరాలను ఖాళీ చేయించింది. గగనతలంపై ఆంక్షలు విధిచడంతో పాక్ ముప్పు తిప్పలు పడుతోంది. అసలే పాక్ ఆర్థిక వ్యవస్థ అంతంతమాత్రంగా సాగుతున్న వేళ..పాక్‌ను అష్టదిగ్బంధనం చేయడంతో నానా ఇక్కట్లు పడుతోంది. మరోవైపు సింధుజలాల రాకను అడ్డుకుంది. దీంతో నీటి కోసం తపిస్తున్నారు. అలాగే పివోకెపై దాడి చేస్తారన్న భయంతో అక్కడ బలగాలను మొహరించారు. ఇకపోతే ఐక్యరాజ్యసమితలో కూడా తాజాగా పాక్‌కు చుక్కెదురయ్యింది. అంతర్జాతీయంగా కూడా భారత్ బలమైన మద్దతును కూడా గట్టింది. ఇవన్నీ కూడా పాక్‌ను దెబ్బతీస్తున్న ఘటనలుగానే చూడాలి. యుద్ధంలో ఇదొక భాగంగా చూడాలి. ఇలా చేయడం వల్ల అసలు యుద్ధంలో పాక్ అడుగు వేయలేని దుస్థితికి చేరుకుంది. పహల్గాంలో ఉగ్రదాడి ప్రతి భారతీయుని హృదయాన్ని తీవ్రంగా గాయపరిచింది. బాధితుల కుటుంబాల పట్ల ప్రతి భారతీయుడూ తీవ్ర సానుభూతి వ్యక్తం చేస్తున్నాడు. ఏ రాష్ట్రానికి చెందినవారైనా,ఏ భాష మాట్లాడేవారైనా ఆ ఉగ్రదాడిలో తమ ఆత్మీయులను కోల్పోయిన వారి బాధను అనుభవిస్తున్నారు. ప్రతి భారతీయుని రక్తం మరిగిపోతోంది. పాక్‌ను తుదముట్టించా లని ప్రతి ఒక్క భారతీయముడు కోరుకుంటున్నాడు. నిజానికి 370 ఆర్టికల్ రద్దు తరవాత కశ్మీర్‌లో మళ్లీ ప్రశాంత పరిస్థితులు నెలకొంటున్నాయి. పాఠశాలలు, కళాశాలలు కళకళలాడుతున్నాయి. విద్యావాతావరణం మళ్లీ చిగురించింది. నిర్మాణ రంగ కార్యకలాపాలు, అభివృద్ధి కార్యకలాపలు గతంలో ఎప్పుడూ లేని విధంగా వేగం పుంజుకున్నాయి. ప్రజాస్వామ్యం అక్కడ వికిసిస్తోంది. యువత స్వయం ఉపాధితో మళ్లీ శక్తిమంత మవుతోంది. పర్యాటకులు వెల్లువెత్తుతున్నారు. ప్రజల ఆదాయాలు గణనీయంగా పెరుగు తున్నాయి. యువత ఉపాధికి కొత్త అవకాశాలను సృష్టించడం జరుగుతోంది. అయితే పహల్గామ్ ఉగ్రవాద దాడితో పర్యాటకుల వెల్లువ నిలిచిపోయింది. సామాన్య కశ్మీరీల ప్రయోజనాలకు తీవ్ర భంగం వాటిల్లింది.

పహల్గాంలో ఉగ్రవాద దాడి చోటుచేసుకున్న వెనువెంటనే ఆసేతు హిమాచలం అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారు. మోదీ ప్రభుత్వం ఎటువంటి చర్య చేపట్టినా తాము సంపూర్ణంగా మద్దతునిస్తామని రాజకీయ పక్షాలు స్పష్టంగా ప్రకటించాయి. ఉగ్రదాడి ఘటన జరిగినప్పుడు సౌదీ అరేబియాలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన అధికారిక పర్యటనను మధ్యలోనే ముగించుకుని స్వదేశానికి తిరిగివచ్చారు. ఉగ్రదాడికి ఇంతకింత మూల్యం చెల్లించుకోక తప్పదని పాక్‌ను కఠినంగా హెచ్చరించారు. ఈ క్రమంలో తీసుకున్న చర్యల వల్లనే ఇప్పుడు పాక్ ఏకాకి అయ్యింది. దానికి ఇప్పుడు చైనా కూడా బహిరంగంగా మద్దతు ఇవ్వలేని దుస్థితి ఏర్పడింది. అందుకే పహల్గాం ఘటనపై తక్షణమే ప్రతీకార చర్యలు చేపట్టాలనే డిమాండ్లు దేశవ్యాప్తంగా వెల్లువెత్తుతున్నాయి. మెరుపుదాడులకు పాల్పడే విమానాలను పాక్ సైనిక దళాలు ముందుగానే పసిగట్టి అడ్డుకుంటాయని సైనిక నిపుణులు గట్టిగానే చెబుతున్నారు. అటువంటి దాడుల ఫలితాలు ఆశించినవిగా ఉండకపోవచ్చని కూడా నిపుణులు అంటున్నారు. భారత్ సైనిక పాటవ ఆధిక్యత దృష్ట్యా సర్జికల్ స్ట్రయిక్స్ కన్నా ఇతరత్రా ప్రత్యామ్నాయాలు ఉన్నాయని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈసారి దెబ్బకొడితే మళ్లీ పాక్ కోలుకోకుండా చేయాల్సి ఉంది. ఎందుకంటే గతంలో నెహ్రూ, ఇందిరల హయాంలో చేసిన తప్పుల వల్ల పివోకె అలాగే ఉండిపోయింది. పాక్ జుట్టు మన చేతిలో చిక్కినా వదిలి పెట్టాం. ఇలాంటి అనుభవాలన్నీ ఇప్పుడు మోడీ ప్రభుత్వం తప్పకుండా గణిస్తోంది. అందుకే సామ,భేద, దాన, దండోపాయాలపై కసరత్తు చేస్తున్నట్లుగా ఉంది. అమెరికా, రష్యాలు సైతం మద్దతుగా ఉన్నాయి. గల్ఫ్ దేశాలు కూడా పాక్‌ను నమ్మేస్థితిలో లేవు. పహల్గాం దాడులకు ప్రతీకారంగా ఎప్పుడు ఎలా ఎలాంటి చర్య తీసుకోవాలనే విషయమై సైనిక దళాలకు ప్రధానమంత్రి సంపూర్ణ స్వేచ్ఛనిచ్చినట్టు ప్రకటించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో జాతీయ భద్రతపై అత్యున్నత నిర్ణయాలు తీసుకునేది ప్రధానమంత్రి మాత్రమే. ఆ నిర్ణయాలను అమలుపరిచేది సైనిక దళాలు. పహల్గాంపై భారత్ ప్రతిస్పందన.. కశ్మీర్‌లో అల్లకల్లోలం సృష్టిస్తున్న శత్రు వర్గాలను అణచి వేయడం వంటివన్నీ ఇప్పుడు అమలు జరుగుతున్నాయి.

# సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ఆస్తులు వెల్లడి

## అత్యంత ధనవంతుడిగా ముందున్న జస్టిస్ విశ్వనాథన్

న్యూఢిల్లీ,మే6 సుప్రీం కోర్టు న్యాయమూర్తులు తమ తమ ఆస్తుల వివరాలను వెల్లడించారు. ఈ మేరకు వెబ్‌సైట్‌లో తమ ఆస్తుల వివరాలను పొందుపరిచారు. రాజకీయనాయకులు ముఖ్యంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు చేయలేని పనిని వారు చేసి ఆదర్శంగా నిలిచారు. ఏప్రిల్ 1న జరిగిన సుప్రీంకోర్టు జడ్జెస్ ఫుల్ కోర్టు మీటింగ్‌లో ఆస్తుల వివరాలు వెల్లడించాలని నిర్ణయించారు. ఈ నిర్ణయం మేరకు సుప్రీంకోర్టు అధికారిక వెబ్‌సైట్‌లో న్యాయమూర్తులు తమ ఆస్తుల వివరాలను వెల్లడించారు. సుప్రీం కోర్టులో మొత్తం 33 మంది న్యాయమూర్తులకు గాను 21 మంది జడ్జిలు తమ ఆస్తుల వివరాలను వెబ్‌సైట్‌లో ఉంచారు. ఈ క్రమంలో న్యాయమూర్తుల్లో అత్యంత ధనిక న్యాయమూర్తి జస్టిస్ కె.వి విశ్వనాథన్ అని లెక్కలు చెబుతున్నాయి. ఆయన తన ఆస్తుల వివరాలను సుప్రీం కోర్టు అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపర్చారు. ఇంతకీ జస్టిస్ కెవి విశ్వనాథన్ ఆస్తులు ఎంత.. అలాగే మిగిలిన జస్టిస్‌ల ఆస్తుల వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ కె వి విశ్వనాథన్ సూపర్ రిచ్ అని తేలింది. సుదీర్ఘ కాలం న్యాయవాదిగా పనిచేసి అనంతరం సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ విశ్వనాథన్ నియమితులయ్యారు. రూ.120 కోట్ల రూపాయలు పెట్టు-బడులు పెట్టడంతో పాటు గత పది ఏళ్లుగా రూ.91 కోట్ల రూపాయలు ఆదాయపన్ను చెల్లించారు జస్టిస్. సుప్రీంకోర్టులోని




మొత్తం 33 మంది న్యాయమూర్తుల్లో నిన్న (సోమవారం) అర్ధరాత్రికి సుప్రీంకోర్టు వెబ్‌సైట్స్‌లో 21 మంది న్యాయమూర్తులు తమ తమ ఆస్తుల వివరాల వెల్లడించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ కన్నాకు బ్యాంక్ అకౌంట్లో రూ.55.75 లక్షల ఫిక్స్డ్ డిపాజిట్స్ , పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్‌లో రూ. 1.06 కోట్లు- ఉన్నాయి. సౌత్ ఢిల్లీలో టూ బెడ్ రూమ్ డీడీఏ ఫ్లాట్‌తో పాటు- కామన్వెల్త్ గేమ్స్ విలేజ్‌లో ఫోర్ బెడ్ రూమ్ ఫ్లాట్ సంజీవ్ కన్నాకు ఉంది. కూతురితో కలిసి మరో ఫోర్ బెడ్ రూమ్ ఫ్లాట్లో 56శాతం వాటాదారుడుగా సంజీవ్ కన్నా ఉన్నారు. తదుపరి సీజేఐ కానున్న జస్టిస్ గవాయ్‌కు బ్యాంక్ అకౌంట్లో రూ.19.63 లక్షలు, పీపీఎఫ్ అకౌంట్‌లో రూ.6.59 లక్షలు ఉన్నాయి. జస్టిస్ గవాయ్‌కు అమరావతి నాగపూర్‌లో వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూములు కూడా ఉన్నాయి. మహారాష్ట్రలోని అమరావతిలో వారసత్వంగా వచ్చిన ఇల్లుతో పాటు- ముంబై, ఢిల్లీలో రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్స్ ఉన్నాయి. అలాగే జస్టిస్ ఓకాకు పీపీఎఫ్‌లో రూ.92.35 లక్షలు, ఫిక్స్ డిపాజిట్ల రూపంలో రూ.21.76 లక్షలు ఉన్నాయి. జస్టిస్ ఓకాకు మారుతి బలేనో కారు ఉండగా దానిపై రూ.5.1 లక్షల రుణం ఉంది.

# సిబిఐ చీఫ్‌గా ప్రవీణ్ సూద్ కొనసాగింపు

## మరో ఏడాది పదవీకాలం పొడిగింపు

న్యూఢిల్లీ,మే6: కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ చీఫ్‌గా ప్రస్తుత డైరెక్టర్ ప్రవీణ్ సూద్ మరో ఏడాదిపాటు కొనసాగనున్నారు. ఈ మేరకు కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఆయన పదవీకాలం మరో ఏడాది పొడిగించారు. ఈ మేరకు డిఓపిటి త్వరలో ఉత్తర్వులు ఇవ్వనుంది. ఈనెల 25తో ప్రవీణ్ సూద్ రెండేళ్ల పదవీకాలం ముగియనుంది. ఈ క్రమంలో ఆయన పదవీ కాలం మరో ఏడాది పొడిగిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. 2023, మే 25న సీబీఐ డైరెక్టర్‌గా ప్రవీణ్ సూద్ నియమితులయ్యారు. కాగా నూతన డైరెక్టర్ నియామకంపై సెలెక్ట్ కమిటీ- సమావేశంలో ఏకాభిప్రాయం కుదరలేదు. నూతన సీబీఐ డైరెక్టర్ నియామకం కోసం సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నాలతో కుడిన సెలెక్ట్ కమిటీ సమావేశమైంది. తదుపరి డైరెక్టర్ కోసం పలువురు పేర్లతో డివోపిటి జాబితాను రూపొందించింది. ప్రతిపాదిత అధికారుల పేర్లపై సెలెక్ట్ కమిటీలో చర్చ జరిగింది. ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ప్రస్తుత డైరెక్టర్ ప్రవీణ్ సూద్ పదవీ కాలాన్ని మరో సంవత్సరం పొడిగించాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సోమవారం



ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. సౌత్ బ్లాక్‌లోని ప్రధాని కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. పహల్గాం దుర్ఘటన అనంతరం తలెత్తిన పరిస్థితులు, సైన్యం సన్నద్ధతపై రాహుల్‌తో అభిప్రాయాలు పంచుకున్నట్టు సమాచారం. ఈ సందర్భంగా రక్షణ శాఖ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్, సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు. నిజానికి ఈ సమావేశం సీబీఐ తదుపరి చీఫ్ ఎంపిక కోసం జరిగింది. సీబీఐ చీఫ్‌ను ప్రధాని, ప్రతిపక్ష నేత, ప్రధాన న్యాయమూర్తులతో కూడిన కమిటీ- ఎంపిక చేయాల్సి ఉంది. దాంతో రాహుల్‌తో పాటు- సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా కూడా ప్రధాని కార్యాలయానికి వచ్చారు. ప్రస్తుత సీబీఐ చీఫ్ ప్రవీణ్ సూద్ ఈ నెలలో పదవీ విరమణ చేయాల్సి ఉంది. సీబీఐ డైరెక్టర్ పదవీకాలం సాధారణంగా రెండేళ్లు ఉంటుంది. అయితే, ప్రత్యేక పరిస్థితుల్లో దీనిని ఐదేళ్ల వరకు పొడిగించే వెసులుబాటు చట్టంలో ఉంది. కర్ణాటక కేడర్‌కు చెందిన 1986 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన ప్రవీణ్ సూద్, గతంలో ఆ రాష్ట్ర డీజీపీగా పనిచేశారు. సుబోధ్ కుమార్ జైస్వాల్ స్థానంలో ఆయన 2023 మే నెలలో సీబీఐ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు.

# అందాల పోటీలపై విమర్శలు

## కొట్టి పారేసిన మంత్రి జూపల్లి

హైదరాబాద్,మే6: హైదరాబాద్ వేదికగా అందాల పోటీలకు రంగం సిద్ధం అయ్యింది. ప్రపం చంలో ఉన్న సుందరీమణులు అంతా హైదరాబాద్ చేరుకుంటున్నారు. తెలంగాణ ఖ్యాతిని విస్తృత పరిచేందుకు ఈ అవకాశాన్ని ప్రభుత్వం బాగాను ఉపయోగించుకుంటోంది. నిజానికి ఇదొక మార్కెట్. ఇక్కడ అతివల అందాన్ని ప్రదర్శించడమన్నది ఒక కళగానేచూడాలి. దీనిపై కొందరు విమర్శలు చేస్తున్నా, తెలంగాణకు మాత్రం ప్రయోజనకారిగానే ఉంటుందని భావించాలి. ఓ పక్క వడ్లు అమ్మేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే.. సిఎం రేవంత్ మాత్రం అందాల పోటీలపై దృష్టి పెట్టారని బిఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అందాల పోటీ పట్ల ఉన్న శ్రద్ధ రైతుల పట్ల లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. రైతులను గాలికి వదిలేసిందని మండిపడ్డారు. ఇకపోతే అందాల పోటీలు అతివలను కించపరిచే వని, వారిని తక్కువ చేసి చూపేవిగా ఉంటాయని సిపిఐ నేత నారాయణ అభిప్రాయపడ్డారు. ఇది కూడా నిజం కాదు. ఈ పోటీల వల్ల తెలంగాణ టూరిజం వెలుగులోకి వస్తుంది. మన వస్తువులకు ప్రపంచ మార్కెట్‌లో విలువ పెరుగుతుంది. మరో రకంగా వ్యాపార కార్యకలాపాలు ఊపందుకుంటాయి. అదనంగా మన ఖజానాకు ఆదాయం కూడా వస్తుందనడంలో సందేహం లేదు. టూరిజం ప్రమోషన్, పెట్టుబడుల ఆకర్షణ కోసమే మిస్ వరల్డ్ పోటీలు నిర్వహిస్తున్నామని పర్యాటక శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు అభిప్రాయపడ్డారు. తెలంగాణ పర్యాటకాన్ని ప్రపంచానికి చూపిస్తామన్నారు. మిస్ వరల్డ్ పోటీలపై కొందరు రాజకీయ కోణంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మిస్ వరల్డ్ పోటీలు ఏ కోణంలో చూస్తే అలా కనిపిస్తాయని.. ఈ ఈవెంట్‌కు వందల కోట్లు ఖర్చుపెట్టడం లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.5 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తోందన్నారు. ప్రభుత్వం ఖర్చు చేసే రూ.5 కోట్లు- కూడా తిరిగి ప్రభుత్వానికి వస్తాయని తెలిపారు.అలాగే తాము ఫార్ములా ఈ రేసును కూడా తప్పు పట్టలేదన్నారు. నిబంధనలు ఉల్లంఘించి చేసిన కోట్ల రూపాయల చెల్లింపులను తప్పు పట్టామని స్పష్టం చేశారు. మమ్మల్ని విమర్శించడమే బీఆర్‌ఎస్ పని అంటూ మండిపడ్డారు. మాజీ మంత్రి హరీష్ రావుకు రైతుల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు.



బీఆర్‌ఎస్ పదేళ్లలో పంటలు ఎండినా రైతులకు పంట నష్టపరిహారం ఇచ్చారా అని ప్రశ్నించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా తాము పరిహారం ఇచ్చామని వెల్లడించారు. బీఆర్‌ఎస్ హయాంలో తరుగు పేరిట రైతులను దళారులు దోచుకున్నారని ఆరోపించారు. బీఆర్‌ఎస్ చేసే విమర్శల్లో పసలేదని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.

ఆకాంక్ష
బుధవారం 7
మే 2025




# ప్రస్తుతానికైతే 'టీ జీరో' ట్రేడింగ్ ఐచ్ఛికమే

న్యూఢిల్లీ: స్టాక్ మార్కెట్లో ప్రస్తుతానికైతే టీంజీరో ట్రేడింగ్ ఐచ్ఛికమని క్యాపిటల్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీ స్పష్టం చేసింది. అయితే ఈ వెసులుబాటు మార్కెట్ వర్గాలు క్రమంగా ఈ విధానానికి మారేందుకు దోహదం చేస్తుందని సెబీ ఛైర్మన్ తుహిన్ కాంత పాండే చెప్పారు. షేర్ల అమ్మకాలు, కొనుగోళ్లు, నగదు చెల్లింపుల ప్రక్రియ ఒకేరోజు ముగిసే విధానాన్ని టీంజీరో సెటిల్‌మెంట్ అంటారు. సెబీ ప్రస్తుతం ఈ విధానాన్ని తప్పనిసరి పద్ధతిలో కాకుండా ఐచ్ఛిక పద్ధతిలోనే అమలు చేస్తోంది. కాగా కృత్రిమ మేధ (ఏఐ) వినియోగంపైనా సెబీ చీఫ్ మాట్లాడుతూ.. ఈ సరికొత్త టెక్నాలజీ రెండు వైపులా పదునున్న కత్తిలాంటిదన్నారు. నియంత్రణ వ్యవస్థను మరింత పటిష్ఠం చేసేందుకు సెబీ ఇప్పటికే ఏఐని వినియోగిస్తోందన్నారు. ప్రస్తుతం ఐపీఓ పత్రాల ప్రాసెసింగ్, ఇతర కార్యకలాపాల పర్యవేక్షణ కోసం దీన్ని ఉపయోగిస్తున్నట్టు వెల్లడించారు.




# భారత స్టాక్ మార్కెట్లకు స్వర్ణయుగం..




విదేశీ సంస్థాగత పెట్టుబడులు భారత మార్కెట్ల లోకి కొనసాగుతూనే ఉండటం, తగ్గుతున్న ముడి చమురు ధరల కారణంగా భారత మార్కెట్లు తారాస్థాయికి పెరుగుతున్నాయి. బెంచ్‌మార్క్ సూచీలు గత 16 సెషన్లలో 12 సెషన్లు లాభపడటం విశేషం.విదేశీ సంస్థాగత పెట్టుబడులు భారత మార్కెట్లలోకి కొనసాగుతూనే ఉండటం, తగ్గుతున్న ముడి చమురు ధరల కారణంగా భారత మార్కెట్లు తారాస్థాయికి పెరుగుతున్నాయి. వీటి నేపథ్యంలో మెరుగైన సెంటి మెంట్ తోడవడంతో ఇవాళ (మే 5న) బెంచ్‌మార్క్ సూచీ లు 2025కి అత్యధిక ముగింపు స్థాయిలో ము గిశా యి. మార్కె ట్లు ముగిసే సమ యానికి, సెన్సెక్స్ 0.4 శాతం లేదా 295 పాయింట్లు పెరిగి 80,797 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 0.47 శాతం లేదా 114.45 పాయింట్లు పెరిగి 24,461 వద్ద ఉంది. బిఎస్ఇ మిడ్‌క్యాప్ 1.45 శాతం లాభపడగా, బిఎస్ఇ స్మాల్‌క్యాప్ 1.23 శాతం లాభప డింది.ఇక, ఇవాల్టి ట్రేడింగ్ విషయా నికొస్తే, మంచి గ్యాప్ అప్ తో ఇవాళ మార్కెట్లు ఓపెన్ అయ్యాయి. తర్వాత, ఇండెక్స్ రోజంతా రేంజ్‌బౌండ్‌లో ఉండి చివరికి 114.45 పాయింట్ల లాభాలతో సెషన్‌ను 24,461.15 వద్ద ముగించింది. బ్యాంక్ నిఫ్టీ, %భూాఖ% బ్యాంక్‌లు మినహా, అన్ని రంగాల సూచీలు గ్రీన్‌లో ముగిశాయి. ఆటో, ఎనర్జీ టాప్ పెర్ఫార్మర్‌లుగా ఉద్భవించాయి. మిడ్‌క్యాప్ ఇంకా స్మాల్‌క్యాప్ సూచీలు గణనీయంగా పురోగమించి, ఫ్రంట్‌లైన్ ఇండెక్స్‌ను అధిగమించిన విస్తృత మార్కెట్లలో నిజమైన ఊపు కనిపించింది. బెంచ్‌మార్క్ సూచీలు గత 16 సెషన్లలో 12 సెషన్లు లాభపడటం విశేషం. దీనికి ప్రధాన కారణం ఫారిన్ పోర్ట్ పోలియో ఇన్వెస్టర్స్. వీళ్లు తిరిగి కొనుగోళ్లకు ఆసక్తి చూపడంతో భారత మార్కెట్లు భారీగా పెరుగుతున్నాయి. దీంతో ఈ కాలంలో సెన్సెక్స్, నిఫ్టీ రెండూ 10 శాతానికి పైగా పెరిగాయి. గత 11 సెషన్లలోనే, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు రూ.38, 300 కోట్లకు పైగా ఈక్విటీలను కొనుగోలు చేశారని %చీణూ% డేటా చెబుతోంది. మరోవైపు, బ్రెంట్ ముడి చమురు ధరలు బ్యారెల్‌కు %వి%60 కంటే తక్కువగా పడిపోయాయి. ఇది ఈ సంవత్సరం ఇప్పటివరకు దాదాపు 20 శాతం తగ్గుదలను సూచిస్తుంది.

# తగ్గిన ధరలకు బ్రేక్..

## మళ్లీ పుంజుకున్న బంగారం, తగ్గిన వెండి ధరలు

బంగారం, వెండి ధరలు 60 నుంచి 70 వేలకు వస్తాయని ఆశించిన వారికి షాకింగ్ న్యూస్ వచ్చేసింది.
ఎందుకంటే పసిడి ధరలు మళ్లీ పుంజుకున్నాయి. గత వారం భారీగా తగ్గిన రేట్లు, ఇప్పుడు మళ్లీ పెరిగాయి. ఆ విశేషాలేంటో ఇక్కడ చూద్దాం.తగ్గిన ధరలకు బ్రేక్..మళ్లీ పుంజుకున్న బంగారం, తగ్గిన వెండి ధరలుదేశవ్యాప్తంగా గత వారం భారీగా పడిపోయిన ధరలకు బ్రేక్ పడింది. ఈ వారం మళ్లీ పెరుగుదల ట్రెండ్ వచ్చేసింది. ఈ క్రమంలోనే నేడు (మే 5, 2025) బంగారం ధరలు మళ్లీ పెరిగాయి (%+శీశ్రీఎ్రాతీఅషెవం =అంవ%). సోమవారం మార్కెట్ మొదలైన నేపథ్యంలో బంగారం ధరలు ఊపందుకున్నాయి. అదే సమయంలో వెండి ధరలు భారీగా తగ్గడం విశేషం. ఈ నేపథ్యంలో మే 5, 2025న 22 క్యారెట్ బంగారం ధర 10 గ్రాములకు




రూ. 87,750కి చేరుకుంది. ఇది మునుపటి రోజుతో పోలిస్తే రూ. 20 ఎక్కువ. ఇక 100 గ్రాముల 22 క్యారెట్ బంగారం ధర రూ. 8,77,500గా ఉంది. ఇక 24 క్యారెట్ బంగారం ధర 10 గ్రాములకు రూ. 22 పెరిగింది. ఈ క్రమంలో 100 గ్రాముల ధర రూ. 9,57,300కు చేరుకుంది.
వెండి ధరలు ఎలా ఉన్నాయంటే.. బంగారం ధరలు పెరుగుతుంటే, వెండి ధరలు మాత్రం భారీగా తగ్గాయి. ఈ క్రమంలో మే 5న కేజీ వెండి ధర రూ. 1000 తగ్గి రూ.97,000కు చేరుకుంది.

# బుమ్రా వైస్ట్ కెప్టెన్సీ బాధ్యతల తొలగింపు!



ఐపీఎల్ తర్వాత టీమ్‌ఇండియా జూన్?లో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ టూర్?లో ఆతిథ్య జట్టుతో భారత్ ఐదు మ్యాచ్?ల టెస్టు సిరీస్ ఆడనుంది. జూన్ 20– ఆగస్టు 04 వరకు పర్యటన సాగనుంది. అయితే ప్రస్తుతం టీమ్‌ఇండియా టెస్టు జట్టుకు సీనియర్ ప్లేయర్ రోహిత్ శర్మ కెప్టెన్?గా వ్యవహరిస్తుండగా, స్టార్ పేసర్ బుమ్రా వైస్ కెప్టెన్?గా ఉన్నాడు. అయితే ఈ టెస్టు సిరీస్?కు బుమ్రాను వైస్ కెప్టెన్? హోదా నుంది తప్పించే ఛాన్స్ ఉన్నట్లు క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి. గత కొంతకాలంగా బుమ్రా గాయాల బారిన పడుతున్నాడు. ప్రస్తుతం బుమ్రా ఫిట్?నెస్ పరంగా వరుసగా ఐదు టెస్టు మ్యాచ్?ల్లో బుమ్రా ఆడడం కష్టమేనని క్రికెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. బుమ్రా రెండు లేదా మూడు మ్యాచ్?లు ఆడే ఛాన్స్ ఉన్నట్లు తెలిసింది. దీంతో మిగిలిన టెస్టులకు బుమ్రా బెంచ్?కే పరిమితం కావొచ్చు. అందుకే సిరీస్ మధ్యలో వైదొలిగే ప్లేయర్?కు కాకుండా అన్ని మ్యాచ్?లు ఆడగలిగే మరో ప్లేయర్?కు వైస్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించాలని మేనేజ్?మెంట్ భావిస్తున్నట్లు సమాచారం.మరోవైపు కోచ్ గౌతమ్ గంభీర్ కూడా ఈ అంశాన్ని పరిశీస్తున్నాడట. తాత్కాలికంగా కాకుండా సుదీర్ఘ కాలం జట్టుకో కొనసాగే ప్లేయర్?నే వైస్?గా ఎంపిక చేయాలని భావిస్తున్నాడని టాక్.

ఈ క్రమంలో యంగ్ ప్లేయర్ శుభ్?మన్ గిల్?కు వైస్ కెప్టెన్ బాధ్యతలు అప్పగించే అవకాశాలున్నట్లు క్రీడా వర్గాల్లో ప్రచారం సాగుతోంది. 'బుమ్రా ఐదు టెస్టులు ఆడే ఛాన్స్? లేదు. అందుకే ఆయా మ్యాచ్‌లకు ఒక్కొక్క ప్లేయర్?ను వైస్?గా నియమించడం కుదరదు. అందుకే ఐదు టెస్టు మ్యాచ్‌లు ఆడే ప్లేయర్?కే వైస్ కెప్టెన్సీ బాధ్యత ఇవ్వాలని అనుకుంటున్నాం' అని బీసీసీఐ మెంబర్ ఒకరు పేర్కొన్నట్లు వార్తలు వస్తున్నాయి. రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ గైర్హాజరీలో బుమ్రా మూడు టెస్టులకు కెప్టెన్?గా వ్యవహరించాడు. 2022లో తొలిసారి ఇంగ్లాండ్?పై టెస్టు మ్యాచ్?లో జట్టును నడిపించాడు. ఈ మ్యాచ్?లో టీమ్‌ఇండియా ఓడింది. ఇక గతేడాది ఆస్ట్రేలియాతో జరిగిన బోర్డర్– గావస్కర్ ట్రోఫీలో తొలి, ఐదో మ్యాచ్?కు కెప్టెన్సీ చేశాడు. ఇందులో ఫస్ట్ టెస్టులో నెగ్గగా, ఐదో మ్యాచ్?లో భారత్ ఓడింది.

# రియాన్ పరాగ్ 6 బంతుల్లో 6 సిక్సర్లు


ఐపీఎల్ 2025లో భాగంగా ఆదివారం జరిగిన మ్యాచ్‌లో బ్యాటర్లు సిక్స్‌ల వర్షం కురిపించారు. రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ వరుసగా 6 బంతులను సిక్సర్లుగా మలిచాడు. రియాన్ పరాగ్ బ్యాటింగ్ చూసిన వారికి తొలి టీ20 వరల్డ్ కప్‌లో యువరాజ్ సింగ్ సిక్సర్లను గుర్తుకుతెచ్చాడు. అయితే రియాన్ పరాగ్ వరుసగా 6 బంతులను సిక్స్‌లు బాదినప్పటికీ యువరాజ్ సింగ్ రికార్డును బద్దలు కొట్టలేకపోయాడు. కోల్‌కతా నైట్ రైడర్స్ నిర్దేశించిన లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో రియాన్ పరాగ్ వరుసగా 6 బంతులను సిక్స్ బాదినప్పటికీ, ఓవర్లో ఆరు సిక్స్‌లు బాదిన వారి జాబితాలో యువరాజ్ సింగ్ సరసన చేరలేకపోయాడు. ఎందుకంటే పరాగ్ ఒకే ఓవర్‌లో వరుసగా ఆ ఆరు సిక్స్‌లు కొట్టలేదు. ఇన్నింగ్స్ 13వ ఓవర్‌లో కేకేఆర్ బౌలర్ మొయిన్ అలీ ఓవర్‌లో రెండవ బంతికి స్ట్రైక్‌కు వచ్చిన రియాన్ పరాగ్ వరుసగా 5 సిక్స్‌లు బాదాడు. ఆ ఓవర్ ముగిసింది. మరుసటి ఓవర్ మొదటి బంతిని షిమ్రాన్ హెట్మెయర్ ఆడాడు, ఆ బంతికి సింగిల్ తీసి పరాగ్ కు స్ట్రైకింగ్ ఇచ్చాడు. అనంతరం 14వ ఓవర్ మొదటి బంతికి హట్మెయర్ సింగిల్ తీసుకున్నాడు. ఆ తర్వాత రెండవ బంతికి రియాన్ పరాగ్ సిక్స్ బాదాడు. ఈ తీరుగా రియాన్ పరాగ్ ఆరు వరుస బంతులను సిక్సర్లుగా మలిచినా ఒకే ఓవర్‌లో కొట్టకపోవడంతో అరుదైన రికార్డు నమోదు కాలేదు. మరో బ్యాడ్ లక్ ఎంటంటే.. విరోచిత



ఇన్నింగ్స్ ఆడిన పరాగ్ సెంచరీ పూర్తిచేయకుండానే వికెట్ కోటల్పోయాడు. రియాన్ పరాగ్ కెప్టెన్ ఇన్నింగ్స్ (45 బంతుల్లో 95, 6 ఫోర్లు, 8 సిక్సర్లు) జట్టుకు విజయాన్ని అందించలేకపోయింది. కనీసం జట్టు గెలిచినా అతడు హ్యాపీగా ఉండేవాడు. ఆల్రెడీ ప్లే ఆఫ్ రేసు నుంచి అధికారికంగా తొలగిన రాజస్తాన్ రాయల్స్ కు ఇది ఊరట కలిగించేంది. చాలా మ్యాచ్‌లలో రాజస్థాన్ రాయల్స్ చివరి వరకు వచ్చి బోల్తా పడుతోంది. కోల్‌కత్తాకు ఆ మ్యాచ్ నెగ్గడం చాలా ముఖ్యం. చివరివరకూ ఉత్కంఠ రేపిన మ్యాచ్ లో ఒక్క పరుగు తేడాతో గట్టేక్కింది డిఫెండింగ్ ఛాంపియన్ కేకేఆర్.

# ఓడినా.. ఆదరిస్తున్నారు

## ప్యాట్ కమిన్స్



ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది.

పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ తెలిపాడు.
ఆశించిన ఫలితాలు సాధించకున్నా అభిమానులు ఆదరిస్తున్నారని చెప్పాడు.'మేము ముందుగా బౌలింగ్ చేస్తాము. మేము కొన్ని విషయాల గురించి చర్చించాము. ఇంకా పూర్తి ఆట ఆడలేదు. మా బేసిక్స్‌ను సవరించాలనుకుంటున్నాం. జట్టులో ప్రతి ఒక్కరూ మ్యాచ్ విన్నర్రే. మాకు డీప్ బ్యాటింగ్ లైనప్ ఉంది. అభిమానుల మద్దతు అద్భుతం. ఆశించిన ఫలితాలు రాకున్నా.. ప్రేక్షకులు అండగా నిలవడం గొప్ప విషయం. మెరుగైన ప్రదర్శన చేసే ప్రయత్నం చేస్తాం.'అని ప్యాట్ కమిన్స్ చెప్పుకొచ్చాడు.టాస్ గెలిస్తే తాము కూడా ముందుగా బౌలింగ్ చేసేవాళ్లమని ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ తెలిపాడు. 'మేం కూడా ముందుగా బౌలింగ్ చేయాలనుకున్నాం. పిచ్ చూడటానికి బాగుంది.
వికెట్‌లో పెద్దగా మారే అవకాశం లేదు. మేం మెరుగైన లక్ష్యాన్ని నమోదు చేసి.. సన్‌రైజర్స్‌ను కట్టడి చేసే ప్రయత్నం చేస్తాం. టోర్నీలో ఇది చివరి దశ. కచ్చితంగా గెలవాల్సిన మ్యాచ్‌లు.

ఆకాంక్ష

బుధవారం 7 మే 2025

# క్యాథరిన్ థెస్రాకు బంపర్ ఆఫర్

టాలీవుడ్‌లో అందం అభినయంతో ఆకట్టుకొనే గ్లామర్ హీరోయిన్ లో క్యాథరిన్ త్రెసా ఒకరు. 'చమ్మక్ చలో' మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ- ఇచ్చి నానితో 'పైసా', అల్లు అర్జున్‌తో 'ఇద్దరు అమ్మాయిలతో', 'రుద్రమదేవి', 'సరైనోడు' వంటి చిత్రాల్లో నటించింది. వరుస విజయాలతో దూసుకెళ్లిన క్యాథరిన్ తెరపై కనిపించి చాలాకాలం అవుతుంది. అవకాశాలు తగ్గడంతో సైలెంట్ అయిపోయింది. సోషల్ మీడియాలో కూడా కనిపించడం లేదు. ఇక తాజాగా ఈ అమ్మడు బంపర్ ఆఫర్ కొట్టేసింది..

మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు అనిల్ రావిపూడి కాంబోలో మంచి ఫ్యామిలీ మూవీ తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ మే లాస్ట్ వీక్ లో ప్రారంభం కానుంది. పూజా కార్యక్రమాలు, ఓపెనింగ్ అయిపోయింది కాబట్టి నేరుగా సెట్స్ లోకి వెళ్ళిపోతారు. ఇక ముందు నుంచి వైరల్ అవుతున్నట్లు-గా మెయిన్ హీరోయిన్‌గా నయనతార ఒకే అయిన విషయం తెలిసిందే. ఇక రెండో కథానాయికగా క్యాథరిన్ త్రెస్సా ఓకే అయ్యిందట. సెకండ్ హీరోయిన్ అయినప్పటికి చిరుతో ఒకటి రెండు పాటలు ఉండడోతున్నయట. అయితే ఇక్కడ క్యాథరిన్ చిరుకి సంబందించి ఓ వార్త వైరల్ అవుతుంది.. ఏంటీ- అంటే.. చిరంజీతో నటించే అవకాశం క్యాథరిన్ కు 2017లోనే వచ్చిందట. 'ఖైదీ నెంబర్ 150' కోసం వివి వినాయక్ తొలుత ఆమెనే అనుకున్నారట. కానీ సుష్మితతో వచ్చిన విబేధాల కారణంగా క్యాథరిన్‌ని తప్పించి కాజల్ అగర్వాల్‌ని తీసుకున్నారట. ఇక కట్ చేస్తే తొమ్మిది సంవత్సరాల తర్వాత క్యాథరిన్ తిరిగి ఆ ఛాన్స్ దక్కించుకోవడం విశేషం.



## తండ్రి కాబోతున్న వరుణ్ తేజ్

ప్రేమ పెళ్లి చేసుకున్ని మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, హీరోయిన్ లావణ్య త్రిపాఠి అందరికి షాక్ ఇచ్చారు. చాలా కాలంగా లవ్‌లో ఉన్నఈ జంట తమ బంధాన్ని సీక్రెట్ గా ఉంచారు. వరుణ్ తేజ్ - లావణ్య మధ్య ఏదో నడుస్తోందని మీడియా కోడై కూసింది. మెగా కాంపౌండ్‌లో లావణ్య త్రిపాఠి ఎక్కుగా కనిపిస్తుండటం.. మెగా -అల్లు కుటుంబాలలో ఏ శుభకార్యం జరిగినా పాల్గొనడంతో ఈ అనుమానాలకు తావిచ్చింది. ఇద్దరూ ఈ గాసిప్స్‌పై మౌనంగానే ఉన్నారు. కానీ మొత్తనికి తమ రిలేషన్‌పై మౌనం వీడిన వరుణ్ - లావణ్య పెద్దల అంగీకారంతో ఒకటయ్యారు. ఇక తాజాగా ఈ యంగ్ కపుల్స్ కు సంబంధించి ఓ ఆసక్తికరమైన వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



## కర్నాటక షూటింగ్ ముగించిన ఎన్టీఆర్

జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ సినిమాతో ఫుల్ బిజీగా గడిపేస్తున్నాడు. కర్ణాటకలో మొన్నటి వరకు షూటింగ్ నిర్వహించారు. షూటింగ్ సెట్స్ నుంచి తాజాగా ఎన్టీఆర్ హైదరాబాద్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎయిర్ పోర్ట్ వద్ద ఎన్టీఆర్ స్టైలిష్ లుక్ లో కనిపించారు. చూస్తుంటే చాలా రగ్గుడ్ లుక్ లో ఉన్నారు. కాస్త బక్కగా మారిపోయిన ఎన్టీఆర్.. గుబురు గడ్డంతో కొత్త లుక్ లోకి మారిపోయాడు. ఇందుకు సంబంధించిన పిక్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. జూనియర్ ఎన్టీఆర్ ఇలాంటి లుక్ లో గతంలో కనిపించాడు. మళ్లీ ఇప్పుడే కనిపిస్తున్నాడు. ఓ వైపు వార్-2 పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. అది ఇంకా రిలీజ్ కాకముందే ప్రశాంత్ నీల్ మూవీని సెట్స్ మీదకు తీసుకెళ్లాడు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది. 2026 జూన్ 25న రిలీజ్ చేస్తున్నట్టు- ఇప్పటికే ప్రకటించారు. త్వరలోనే విదేశాల్లో షూటింగ్ ఉంటుందనే ప్రచారం జరుగుతోంది. ప్రశాంత్ నీల్ మూవీ అంటే కచ్చితంగా ఎలివేషన్లు ఉండాల్సిందే. ఇప్పుడు జూనియర్ ఎన్టీఆర్ కు ఎలాంటి ఎలివేషన్లు ఉంటాయో చూడాలి. ఈ మూవీలో ఇంకా నటీ-నటు-లను తీసుకుంటూనే ఉన్నారు.




## క్షమాపణలు చెప్పేసిన సోనూ నిగమ్



కొన్ని రోజులుగా సింగర్ సోనూనిగమ్ పేరు వార్తల్లో నిలుస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఆయన కర్ణాటక ప్రేక్షకులకు క్షమాపణలు చెప్పారు. బెంగళూరులో జరిగిన కాన్సర్ట్‌లో ఆయన చేసిన కామెంట్స్‌పై 'కర్ణాటక రక్షణ వేదిక' బెంగళూరు సిటీ యూనిట్ అధ్యక్షుడు ధర్మరాజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదైన విషయం తెలిసిందే. తాజాగా ఈ మొత్తం వ్యవహారంపై సోనూనిగమ్ క్షమాపణలు చెప్పారు. మొదట తన కామెంట్స్‌పై పూర్తి వివరణ ఇచ్చిన ఆయన.. తాజాగా మరో పోస్ట్‌లో కన్నడ ప్రేక్షకులకు క్షమాపణలు చెప్పారు. సారీ కర్ణాటక.. నాకున్న అహం కంటే మీపై ఉన్న ప్రేమే ఎక్కువ అని పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఆ పోస్ట్ వైరల్‌గా మారింది. ఇక ఈ వ్యవహారంపై వారంలోగా ఇన్వెస్టిగేషన్‌కు హాజరుకావాలంటూ బెంగళూరు పోలీసులు గాయకుడికి నోటీ-సులు జారీ చేశారు. మరోవైపు, సోనూపై 'కర్ణాటక ఫిల్మ్‌ఛాంబర్ ఆఫ్ కామర్స్' బ్యాన్ విధించినట్టు- సమాచారం. ఏప్రిల్ 26న సోనూనిగమ్ బెంగళూరులో ఓ కాన్సర్ట్ నిర్వహించారు. ఆ వేదికపై ఆయన పాటలు పాడుతున్న సమయంలో ఓ అభిమాని కన్నడలోనే పాడాలంటూ డిమాండ్ చేశాడు.



## అనసూయకు ఫ్యామిలీ సపోర్ట్

అనసూయ భరద్వాజ్.. ఈ పేరుకు పరిచయం అక్కర్లేదు. బుల్లి తేరపై జబర్దస్త్ షో ద్వారా యాంకర్‌గా ఎంట్రీ- ఇచ్చి సెన్సేషన్ క్రియేట్ చేసింది. తన అందం, అభినయంతో చెరగని ముద్ర వేసుకుని, తనకంటూ స్పెషల్ ఇమేజ్‌ను సొంతం చేసుకుంది. ఈ ఇమేజ్ కాస్త తనకు వరుస సినిమా అవకాశాలు కూడా తెచ్చి పెట్టింది. ఇప్పటి వరకు 'క్షణం', 'రంగస్థలం', 'పుష్ప', 'ఖిలాడీ' వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. చివరిగా పుష్ప 2, రాజాకార్ వంటి చిత్రాల్లో నటించింది. నెక్స్ట్ పవన్ కళ్యాణ్ 'హరి హర వీరమల్లు : పార్ట్ 1' చిత్రంతో అలరించబోతోంది. అలాగే వీటితో పాటు-గా 'ఫ్లాష్ బ్యాక్', 'వోల్ఫ్' అనే చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది. ఇక మూవీస్ విషయం పక్కన పెడితే వ్యక్తి గతంగా అనసూయ చాలా స్ట్రాంగ్ అని చెప్పాలి. ఆమె వస్త్రధారణ పై ఎన్నో ట్రోల్స్ వస్తున్న ఎదుర్కొంటూ వారికి తగిన సమాధానం ఇస్తూ ఉంటుంది. అయితే తాజాగా ఈ అమ్మడు కెరీర్ విషయంలో తన ఫ్యామిలీ సపోర్ట్ గురించి ఇంట్రెస్టింగ్ విషయాలు పంచుకుంది..ఇలాంటి బట్టలు వేసుకుంటే ఇంట్లో వారు ఆమెను ఏం అనడం లేదా? అని కొన్ని ప్రశ్నలు సోషల్ మీడియా వినిపిస్తున్నాయి వాటి మీద మీ అభిప్రాయం ఏంటని ప్రశ్నించగా.. అనసూయ మాట్లాడుతూ.. 'ఇంట్లో భార్యగా, కోడలిగా, తల్లిగా, ఒక మహిళగా నా బాధ్యతలు నిర్వర్తిస్తూనే ఉన్నాను. అందుకే నా కుటుంబం మొత్తం నా వృత్తికి ఎంతో సహకరిస్తారు. నా భర్త సుశాంక్ భరద్వాజ్ తో తెరపై 15 ఏళ్ల వరకు నా కెరీయర్ ఉంటుందని ముందే పర్మిషన్ తీసుకున్నా. అనుమతి తీసుకున్న తర్వాతే టెలివిజన్ రంగంలో అడుగు పెట్టాను. ఇక డ్రెస్సింగ్ విషయంలో నేను నా ఫ్యామిలీ క్లారిటీగా ఉన్నాం' అంటూ చెప్పుకొచ్చింది.

